1
నవతెలంగాణ
నల్లగొండ
గురువారం మార్చి 20, 2025 | www.navatelangana.com



అంకెలతో కుస్తీ..

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలతో కుస్తీ పట్టినట్టుగా ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో సంక్షేమానికి, విద్యారంగానికి ఉపాధిలకు తాను చెప్పిన మాటల్లో చేతుల్లో కనిపించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ బడ్జెట్ అంకెలతో కుస్తీ పట్టినట్లు ఉందని మేధావులు పేర్కొంటున్నారు. ప్రకటించిన అంకెల బడ్జెట్ ఖర్చు అవుతుందా? అనే సందేహం నేటి నుంచే మొదలైంది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి చేయకుండా కేటాయించిన పద్దును పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బడ్జెట్ సంఖ్యలు సరిపోవని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ప్రవేశపెట్టిన బడ్జెట్ రాబడికి పోబడికి తేడా ఉన్నది అనే సందేహం వస్తుంది..

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసే విధంగా ప్రకటించిన సంఖ్యల బడ్జెట్ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నారు విద్య. రంగాన్ని బలోపేతం చేస్తామని. విద్యా కమిషన్ ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం 15శాతం కేటాయిస్తామని ప్రకటించి కేవలం ఏడు శాతం మాత్రమే కేటాయించారు. రాష్ట్రంలో ఉన్న ప్రాజెక్టులను సంపూర్ణంగా పూర్తి చేస్తామని చెప్పిన మాటలు చేతల్లో కనిపించలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి మణిహారంగా ఉన్న మూసీ ప్రాజెక్టును ప్రక్షలన చేస్తామని ముఖ్యమంత్రి స్వయంగా పుట్టినరోజు సందర్భంగా మూసీ సుందర్శించి ప్రకటించారు. కేంద్ర బడ్జెట్లో మొండి చేయి చూపడం, అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం సైతం బడ్జెట్లో మూసీకి నిధులు కేటాయించలేదని ప్రతిపక్షాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఉద్యోగుల ఊసే లేని బడ్జెట్ , విద్యారంగానికి అరకొర నిధులు

నవతెలంగాణ-మిర్యాలగూడ టౌన్

బుధవారం రాష్ట్ర ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ ఉద్యోగస్తులను విస్మరించిందని వారి ప్రస్తావన లేకపోవడం ఉద్యోగస్తులు ఆందోళనకు సిద్ధమవుతున్నారు. గత సంవత్సరం కన్నా రాష్ట్ర బడ్జెట్ ఎక్కువ కనిపిస్తున్నప్పటికీ విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించడం పట్ల సర్వత్ర నిరసన వ్యక్తం చేస్తునారు. యువతకు పెద్ద పీఠ వేశామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పడమే తప్ప ఆచరణలో శూన్యమని బడ్జెట్ తెలియజేస్తుంది. గత సంవత్సరం 2 లక్షలా91 వేల కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టారు. అందులో ఏడు శాతం నిధులను విద్యరంగానికి పెట్టారు. ఈ సంవత్సరానికి 3 లక్షలా 4 965 కోట్ల వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి నవమాత్రంగా నిధులు కేటాయించింది. కొత్తగా 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఈ విద్యా సంవత్సరం ప్రారంభిస్తున్నట్టు బడ్జెట్లో మంత్రి తెలిపారు. ఎస్టీ, ఎస్సీ పిల్లలను ఒకే గూడు కిందికి తీసుకురావాలని ,దాంతో సామాజిక ఐక్యత ఏర్పడుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చెప్పిన విషయాలను మంత్రి ప్రస్తావించారు. రాష్ట్రంలో 666 పాఠశాలకు భవనాలు లేవని మౌలిక సదుపాయాలు కూడా అంతంతగా ఉన్నాయని అందుకే తమ ప్రభుత్వం విద్యారంగాన్ని పటిష్టపరుస్తుందని మంత్రి చెప్పడం హాస్యాస్పద మని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు. విద్యారంగానికి 23 వేలా 108 కోట్లు కేటాయించారు. ఉద్యోగుల జీతభత్యాలపై పిఆర్సి ఎప్పుడు ఇచ్చేది అన్న విషయంపై బడ్జెట్లో ప్రస్తావించకపోవడం ఉద్యోగస్తులను నిరాశపరిచింది. గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగస్తులు పిఆర్సి పైన డీఏ పైన ఆశలు పెట్టుకున్న వారికి నిరాశ మిగిలింది. పిఆర్సి పై వేసిన కమిటీ నివేదిక సమర్పించడానికి సిద్ధంగా ఉన్న ప్రభుత్వం వాటిని తెప్పించకపోవడం విచారకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో మంత్రి మాటల్లో ఆశ కనిపించినా చేతల్లో శూన్యమని పలువురు అభిప్రాయపడుతున్నారు.



యాదాద్రి భువనగిరి జిల్లాకు రాష్ట్ర బడ్జెట్లో అరకొర నిధులే
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

2025 - 26 రాష్ట్ర బడ్జెట్ 3 లక్షల కోట్లకు పైగా నిధులతో ప్రతిపాదన పెట్టారు దీనికి సవరించాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లాకు అరకుర నిధుల కేటాయించారు.జిల్లాకు జీవనాధారమైన బస్వాపురం రిజర్వాయర్గం, గంధమల్ల రిజర్వాయర్ మూసీ ప్రక్షాళన ఈ అంశాలపై సమగ్రమైన నిధుల కేటాయింపు లేదు.మూసీ ప్రక్షాళన పైభాగం తప్ప జిల్లా పరిధిలో ఎస్టీపీ నిర్మాణంపై ప్రకటన లేదు.ప్రజా పోరాటాల ఫలితంగా బడ్జెట్లో పెట్టిన బునాదిగాని, ధర్మారెడ్డిపల్లి కాలువల నిధుల విషయంలో ఊరట కలిగిస్తుంది.జిల్లా కేంద్రంలో పీజీ మరియు డిగ్రీ కళాశాల, చౌటుప్పల ప్రాంతంలో డిగ్రీ కళాశాల పై ఎలాంటి కేటాయింపులు లేవు.గతం కన్నా విద్యారంగానికి రెండు శాతం తక్కువ నిధులు కేటాయించడం దారుణం.30శాతం నిధులు కేటాయిస్తే తప్ప విద్యారంగానికి న్యాయం జరగదు. ప్రైవేట్ రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లుగాబడ్జెట్ ఉంది. ఆరు గ్యారెంటీల్లో మహిళలకు 2500 కూతురు పెళ్లికి తులం బంగారం పెన్షన్ల పెంపుపై దాటవేశారు.బీసీ, మైనార్టీ డిక్లరేషన్కు ఈ ప్రభుత్వం కట్టుబడి లేదని బడ్జెట్ సూచిస్తుంది.



ప్రాధాన్యతా రంగాలను విస్మరించారు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడిగా ఉంది. గతం కన్నా బడ్జెట్ నిధులు పెంచారు తప్ప ప్రాధాన్యత రంగాలను విస్మరించారు. బడ్జెట్ ప్రాధాన్యత క్రమంలో కేటాయించాలి. కేటాయించిన ప్రతి రూపాయి ఖర్చు చేయాలి. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయింపులు లేవు. మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ఈ బడ్జెట్ లో పెద్దగా నిధులు కేటాయించలేదు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 10శాతం కూడా అమలు చేయలేదు. ప్రజలకు నేరుగా ప్రయోజనం కలిగించే సంక్షేమ పథకాలకు తక్కువ నిధులు కేటాయించారు. మిగిలిన హామీలు కూడా ఇప్పట్లో అమలు అయ్యేలా కనిపించడం లేదు. విద్య, వైద్య రంగాలకు నిధులు స్వల్పంగా పెంచారు. గొర్రెల కాపరులకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. దళితుల సంక్షేమానికి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదు.



కేటాయించిన బడ్జెట్ అంకెలను ప్రజల సంక్షేమానికి ఖర్చు చేయాలి
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నల్లగొండప్రాంతీయ ప్రతినిధి: బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలను పూర్తిగా ఖర్చు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలి. 2023 శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడానికి నిధుల కేటాయింపులు సరిగా లేవు. రైతు రుణమాఫీ, రైతు భరోసా నిధులను సాగు చేస్తున్న రైతులందరికీ ఎప్పటి వరకు చెల్లిస్తారు పేర్కొనలేదు. వ్యవసాయ, సాగునీటిపారుదల, ఇందిరమ్మ ఇండ్లకు బడ్జెట్ తక్కువగా కేటాయించారు. సంక్షేమ రంగాలకు ప్రతి సంవత్సరం బడ్జెట్ అంకెల్లో కేటాయిస్తున్నప్పటికీ ఖర్చులు మాత్రం నామమాత్రంగానైనా చేయడంలేదు. విద్య వైద్య రంగాలకు తగిన నిధులను కేటాయించలేదు. మహిళా పొదుపు సంఘాలకు మ్యాచింగ్ గ్రాంట్ తో పాటు పావుల వడ్డీ రుణాలు ఎప్పటి వరకు ఇస్తారో కూడా చెప్పలేదు. నియోజకవర్గానికి 3500 గృహ నిర్మాణాలు చేపట్టితే ఇండ్లు లేని నీరుపేదల వరకు ఎప్పటి వరకు పూర్తవుతాయి? మొత్తంగా బడ్జెట్ను పరిశీలిస్తే రాబడికి పోబడికి తేడా ఉందన్నారు. ఖర్చులకు తగ్గట్లుగా ఆదాయం ఏరకంగా సమకూర్చుకుంటారో బడ్జెట్లో చెప్పలేదన్నారు. అంకెల్లో కేటాయింపులు చేసి ఖర్చులు పెట్టలేదన్నారు.



తెలంగాణ బడ్జెట్ అంకెలతో కుస్తీ
సబ్బండ వర్గాల బడ్జెట్
శంకర్ నాయక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎమ్ ఎల్ సి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ సబ్బండ వర్గాలకు న్యాయం చేసే విధంగా ప్రవేశపెట్టారు. వ్యవసారంగానికి, ప్రాజెక్టులకు సంక్షేమానికి అనుకూలంగా బడ్జెట్ ను కేటాయించారు. కాంగ్రెస్ బడ్జెట్ సబ్బండ వర్గాలు మెప్పు పొందే విధంగా ఉందది,



కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా
కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున, క్లాక్ టవర్

2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్లతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 40,231, 61, 80 కోట్ల రూ. లతో ఎస్సీ ఎస్డిఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయింది. బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలి. చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న మాట నిలబెట్టుకోవాలి.



విద్య, వైద్య రంగాలకు బడ్జెట్లో ప్రాధాన్యత లేదు
వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర బడ్జెట్లో విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత క్రమంలో కేటాయింపులు లేవు. గత బడ్జెట్లో భారీగా కేటాయించిన ప్రభుత్వం ఖర్చు మాత్రం చేయలేదు. కేటాయింపులకు ఖర్చులకు పొంతన లేదు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా నెలకు 2500 ఇస్తామన్న ప్రభుత్వం బడ్జెట్ లో కనీస ప్రస్తావన లేదు. దళితుల సంక్షేమం కోసం అంబేద్కర్ అభయాస్తం ద్వారా దళితులను ఆదుకుంటామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లో దీని గురించి ప్రస్తావన లేదు. నిరుద్యోగ యువత గురించి ఒక్క మాట చెప్పలేదు. ఉపాధి హామీకి తగిన నిధులు కేటాయించలేదు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు నిధులు పెంచాలి.



కార్మిక , ఉద్యోగులకు ఉపయోగపడని రాష్ట్ర బడ్జెట్
సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశ పెట్టిన రూ. 3,04 ,965 కోట్ల బడ్జెట్లో కార్మికుల , ఉద్యోగుల వేతనాలు , సంక్షేమం గురించి ఎటువంటి ప్రస్తావన లేకపోవడాన్ని ఖండిస్తున్నాం. బడ్జెట్ లో కార్మిక శాఖకు కేవలం 900 కోట్లు మాత్రమే కేటాయించారు.రాష్ట్రంలో కోటి 50 లక్షల మంది ఉన్న కార్మికులకు ఏవిధంగా ఈ బడ్జెట్ ఏమాత్రం సరిపోదు.బడ్జెట్ కేటాయింపులలో అంగన్వాడీ, ఆశా, గ్రామపంచాయితీ, మధ్యాహ్న భోజనం, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు గురించి కానీ, ఉద్యోగాల రెగ్యులరైజేషన్ గురించి కానీ అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమబోర్డు గురించి కానీ కనీస ప్రస్తావన లేదు.



కార్మిక వర్గాన్ని నిరాశపరిచిన బడ్జెట్
సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ లక్ష్మీనారాయణ,క్లాక్‌టవర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల 4 వేల 965 కోట్ల తో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక వర్గాన్ని తీవ్ర నిరాశకు గురి చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఊరించి ప్రవేశపెట్టిన 2025- 26 రాష్ట్ర వార్షిక బడ్జెట్లో కార్మిక సంక్షేమానికి 900 కోట్లు కేటాయించడం అన్యాయం. రాష్ట్రంలో సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గానికి, వివిధ తరగతుల ప్రజలకు సేవలు అందిస్తున్న కోటి యాభై లక్షల మంది కార్మిక వర్గానికి న్యాయం జరగలేదు. హమాలి ,ట్రాన్స్పోర్ట్ ఇతర అసంఘటితరంగా కార్మికులకు సంక్షేమ బోర్డు కావాలని పోరాడుతుంటే వారి ఊసే లేదని అన్నారు. షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ లో కోటి 20 లక్షల మంది పనిచేస్తున్న వారి సంక్షేమం కోసం ఒక మాట మాట్లాడలేదు. ప్రభుత్వం బడ్జెట్ ను సవరించి సరైన కేటాయింపులు చేయాలని కోరారు.



రాష్ట్ర బడ్జెట్ సంతృప్తికరం
సీపీఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, క్లాక్‌టవర్

నల్లగొండ: తెలంగాణ అసెంబ్లీ లో డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని రంగాల ప్రజలు సంతృప్తి చెందే విధంగా ఉంది. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు అమలు చేయడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అన్ని వర్గాలకు ఉపయోగపడుతుంది.. బడ్జెట్లో ప్రధానగావ్యవసాయ రంగానికి శాఖ: రూ. 24,439 కోట్లు రైతులకు పెట్టుబడి సాయం కోసం రైతు భరోసా పథకం: రూ. 18,000 కోట్లు కేటాయించి వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం కోసం నిధులు కేటాయించారు. అదేవిదంగా నీటిపారుదల శాఖ 23,373 కోట్లు కేటాయించారు. ఈ బడ్జెట్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెడింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన ఎస్ ఎల్ బి సి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి త్వరితగతిన పూర్తిచేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలి.



మేనిఫెస్టోలోని హామీలను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్
ఎరనాగుల సైదులు, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి15% బడ్జెట్ కేటాయించక పోగా, గత సంవత్సరం కంటే తక్కువ శాతం నిధులను కేటాయించారు. విద్యాశాఖ పరిధిలో ఉన్న 26,067 పాఠశాలలను గాలికొదిలేసి, రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ప్రభుత్వం మాట్లాడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివేవారు అత్యధికులు బడుగు బలహీన వర్గాల వారు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు.



బడ్జెట్లో విద్యా రంగానికి మొండిచేయి చూపిన ప్రభుత్వం
ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రాష్ట్ర బడ్జెట్లో రూ.3,04,956 కోట్లు, విద్యారంగానికి రూ.24,108 కోట్లు కేటాయించింది.కేవలం 7.57శాతం మాత్రమే కేటాయించారు, కొటారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయిస్తామని,కానీ బడ్జెట్ 7.57శాతం మాత్రమే కేటాయించింది. ఇది ఏమాత్రం విద్యారంగానికి సరిపోదు. గత బడ్జెట్లో విద్యారంగానికి రూ.21,292 కోట్లు కేటాయించారు ఈ బడ్జెట్లో రూ. 24,108 కోట్లు కేటాయించారు.బడ్జెట్లో పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయాంబర్స్‌మెంట్ ఊసే లేదు.సంక్షేమహాస్టళ్ళ, వాటి మరమ్మతులకు బడ్జెట్లో కేటాయింపులు లేవు.

అప్పు చేసి పప్పు కూడు బడ్జెట్
సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట



ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన రాష్ట్ర వార్షిక బడ్జెట్ అప్పు చేసి పప్పు కూడు లాగ ఉంది. ఈ బడ్జెట్లో గ్రామ పంచాయతి, మున్సిపల్, ఆశ, అంగని వాడి వర్కర్ల జీత బత్యాల ఊసెత్తని తీరు స్పష్టంగా కనిపిస్తుంది. 2025-26 రాష్ట్ర బడ్జెట్లో మూడు లక్షల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా ఎన్నికల హామీలకు పెద్ద పీట వేసినట్లుగా ఉంది. కేటాయింపులు సరే కానీ ఖర్చు ఎలా చేస్తారో చెప్పకపోవడం విడ్డూరంగా ఉంది. ఇది పూర్తిగా బట్టి గారి భ్రమల బడ్జెట్ తప్ప మరోకటి కాదు.



వ్యవసాయ కార్మికులను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్
వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరి

రాష్ట్ర ప్రభుత్వం 3,04,965 కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. తెలంగాణ రైజింగ్ 2025-26 ప్రణాళిక బడ్జెట్‌గా ప్రతిపాదించిందని దీని కనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు లేవు.పూర్తిగా వ్యవసాయ కార్మికులను విస్మరించిందిగా బడ్జెట్ ఉంది.ఈ బడ్జెట్‌ను సవరించి పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ ప్రతిపాదనలు ఉండాలి. వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బడ్జెట్ సవరణలు చేయాలి.రాష్ట్రంలో లక్ష మంది పేదలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, ఈ బడ్జెట్‌లో వారి ప్రస్తావన లేదు. ఉపాధి హామీ చట్టాన్ని పట్టణాలకు విస్తారింపచేస్తామని, సంవత్సరానికి 150 రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ. 400ల వేతనం ఇస్తామన్న వాగ్దానం అమలుకు ఇందులో కేటాయింపులు లేక పోవడం దారుణం. సివిల్ సప్లయికి కేటాయింపులు చేసినప్పటికి కో- ఆపరేటివ్ ద్వారా మీని సూపర్ మార్కెట్స్‌గా రేషన్ షాపులను నడిపి ప్రజా పంపిణీని బలోపేతం చేస్తామన్న హామీ ఈ బడ్జెట్ ద్వారా సాధ్యం కాదు.పేదలను, వ్యవసాయ కార్మికులను విస్మరించేదిగా ఈ బడ్జెట్ ఉంది.

నేతన్నకు రాష్ట్ర బడ్జెట్‌లో మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్
చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు

నవతెలంగాణ-భువనగిరి

చేనేత పరిశ్రమ పరిరక్షణ , కార్మికుల ఉపాధి, సంక్షేమ పథకాల అమలుకు,2025-26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ. 2000 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ. 371 కోట్లు మాత్రమే నిధులను కేటాయించి కార్మికులకు మొండి చేయి చూపింది.చేనేత కార్మికులకు నేతన్న బీమా, నేతన్న భరోసా, నేతన్న పొదుపు, పథకాలను పునర్ ప్రారంభిస్తామని ప్రకటన చేసిన ప్రభుత్వం, సర్వేల పేరుతో కాలయాపన చేసింది.కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తూ, లబ్దిదారులను తగ్గించే కుట్రచేస్తుంది.



రజకుల సంక్షేమానికి బడ్జెట్ పెంచాలి
రజకసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వద్దేబోయిన వెంకటేష్

నవతెలంగాణ-భువనగిరి

రజకుల సంక్షేమానికి మరింతగా బడ్జెట్‌ను పెంచాలి.2025-06 సంవత్సర బడ్జెట్ లో రజక వృత్తిదారుల సంక్షేమానికి రూ:200కోట్లు ప్రభుత్వం బడ్జెట్లో కేటాయింపులు చేశారు. ఉచిత విద్యుత్ పథకానికి రూ:150కోట్లు, సంక్షేమ మరియు మోడ్రన్ ధోబీఘాట్లు నిర్మాణానికి కేవలం రూ:50 కోట్లు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో సుమారుగా ఐదు లక్షల కుటుంబాలు రజక వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారు. మార్పుల్ని వృత్తి శిక్షణ- ఉపాధి కల్పన ఆధునిక యాంత్రికరణ ధోబిఘాట్లను మరియు నూతన డ్రై క్లీనింగ్ లాండ్రీలను నెలకొల్పడానికి ప్రభుత్వం రూ:10లక్షల వరకు వృత్తిదారులకు ఇచ్చే విధంగా బడ్జెట్‌ను పెంచాలి.



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది :
కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర రావు

నవతెలంగాణ-సూర్యాపేట

రూ.3,04,965 కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అద్భుతంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లలో కెల్లా ఇది అత్యున్నతమైన బడ్జెట్. ఇంత అత్యుత్తమమైన బడ్జెట్ ప్రవేశపెట్టడం వలన బీఆర్ఎస్ పార్టీ వారికి కంటిమీద కునుకు లేకుండా పోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం సునిశిత దృష్టితో ముఖ్యమైన రంగాలవారికి మునుపెన్నడూ లేనివిధంగా నిధులు కేటాయించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. ఒక పక్క ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితి ఉన్నా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ వర్గాల అభివృద్ధే ధ్యేయంగా కేటాయింపులు జరపడం హర్షణీయం.

అంకెల గారడీ బడ్జెట్ : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 -26 బడ్జెట్ అంకెల గారడిగా ఉన్నదని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు.బుధవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడారు.3 లక్షలా 4 వేలా 960 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వం రూపొందించిన బడ్జెట్ అంకెల గారడీగా ఉంది. గత ఏడాది రూ.70 వేల కోట్ల లోటు బడ్జెట్‌తో ఉన్నదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారన్నారు.గతేడాది రూ.49 వేల కోట్లతో వ్యవసాయరంగానికి బడ్జెట్ కేటాయింపు చేయగా, ఇప్పుడు 24వేల 439 కోట్లతో కేటాయింపు చేశారన్నారు.ఇదెలా వ్యవసాయరంగానికి మేలు జరుగుతుంది? 50 లక్షల కుటుంబాలకు ఉచితంగా కరెంట్ ఇస్తున్నామని చెబుతున్న కనీసం 25 లక్షలకు మించడంలేదు. 43 లక్షల కుటుంబాలకు రూ. 500 కు గ్యాస్ సరఫరా చేస్తున్నామంటున్నా అది 25 లక్షల కుటుంబాలకు మించడం లేదన్నారు.రైతు భరోసాకు రూ.8వేల కోట్లు బడ్జెట్‌లో కేటాయించామని చెప్పిన 3,400 కోట్లు ఇచ్చి రైతులను మోసం చేసారు. ఆత్మీయ భరోసా పథకం కింద వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల చొప్పున గతేడాది ప్రకటించి ఇప్పటికీ అమలు చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు.

విద్యారంగానికి తక్కువ నిధుల కేటాయింపు తగదు
టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు టీ.నర్సింహ్మ మూర్తి

నవతెలంగాణ-నకిరేకల్



రాష్ట్ర బడ్జెట్ కేటాయింపుల్లో విద్యారంగానికి నిధులు 7.5 శాతం మాత్రమే కేటాయించారని, ఈ నిధులు ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి ఏమాత్రం ఉపయోగపడవు. గత ప్రభుత్వం పాఠశాల విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసింది. దానిని తిరిగి పునర్నిర్మించే పని ఈ ప్రభుత్వం చేస్తుందని భావిస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి చాలా తక్కువ నిధులు కేటాయించడం తీవ్ర నిరాశపరిచింది. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, కొత్త టీచర్ల నియామకాలు చేపట్టాలన్న విద్యకి ఈ నిధులు సరిపోవు. వివిధ రకాల స్కీముల ద్వారా వచ్చే నిధులతో కాకుండా ప్రభుత్వ నిధుల ద్వారానే ప్రభుత్వ విద్యాభివృద్ధికి దోహదమవుతుంది. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి 30 శాతం నిధులు తమ బడ్జెట్ లో రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాలని చెప్పిన కొఠారి కమిషన్ సిఫార్సుల దరిదాపుల్లో కూడా ఈ బడ్జెట్లో కేటాయింపులు లేకపోవడం శోచనీయం.

పేరు గొప్ప.. ఊరు దిబ్బ బడ్జెట్
బ్యాంకింగ్ రంగ నిపుణులు పెద్దిరెడ్డి గణేష్

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్ర వార్షిక బడ్జెట్ పేరు గొప్ప.. ఊరు దిబ్బగా ఉంది. గత ప్రభుత్వాల కంటే పెద్ద బడ్జెట్ దాదాపుగా రూ.3.05 లక్షల కోట్లుగా పెంచారు. కావాలంటే దీన్ని రూ.4 లక్షల కోట్లకు కూడా పెంచగలరు. బడ్జెట్ మొత్తంలో దాదాపు 2.26 లక్షల కోట్లు పూర్తిగా రెవెన్యూ వ్యయంగా, కేవలం 36 వేల కోట్లు మాత్రమే మూలధన వ్యయంగా చెప్పారు. బడ్జెట్‌లో సింహభాగం వడ్డీ చెల్లింపులకు పోగా.. ప్రస్తుత బడ్జెట్లో షుమారు 70 వేల కోట్లు లోటును మళ్ళీ అప్పుల ద్వారా, 24 వేల కోట్లు హైదరాబాద్ నగరం లో విలువైన స్థలాలను అమ్మటం ద్వారా సమకూర్చుకోనున్నట్లు చూపెట్టారు. ఈ వార్షిక బడ్జెట్ అంతా గత తెలంగాణ ప్రభుత్వ బడ్జెట్ ప్రణాళిక పద్దులను యథాతథంగా అంకెలను పెంచారు. రాష్ట్ర వార్షిక ఆదాయం ,తద్వారా ప్రజల తలసరి ఆదాయం 9.6శాతం పెరిగినట్లుగా ఆర్థిక మంత్రి ప్రకటన నిజం కావచ్చు..కానీ పట్టణ,గ్రామీణ ప్రజల ఆదాయాల మధ్య అంతరం ఇంకా పెరిగింది. ఈ బడ్జెట్ ప్రజలకు చివరకు నిరాశనే మిగిల్చింది.

విద్య రంగానికి 30శాతం నిధులు కేటాయించాలి :: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని,. బడ్జెట్లో విద్యారంగనికి తక్కువనిధులు కావాలని కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ వెంకటేశ్ అన్నారు. బుధవారం అసెంబ్లీలో విద్యారంగానికి ప్రవేశపెట్టిన బడ్జెట్లో తక్కువ నిధులు కేటాయించడం నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. 23 వేల 108 కోట్లు రాష్ట్ర విద్య రంగా అభివృద్ధికి సరిపోవు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కు సంబంధించింది 8 వేల కోట్ల దాకా పెండింగ్లో ఉన్నాయన్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 7.57 శాతం నిధులు కేటాయించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ విద్య సంస్థలు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, హాస్టల్స్, గురుకులాలు, యూనివర్సిటీలు అభివృద్ధి కావాలంటే 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయిస్తేనే అభివృద్ధి చెందుతాయన్నారు. విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల అధ్యక్షుడు రామావతు రాజేష్,గణేష్ శివ, గంగా రాజు,అనిల్, కుమార్ రవి, ప్రవీణ్, ఉపేందర్, మనోజు, విజయ్, శంకర్, ఆంజనేయులు, అనిల్, రవి, యశ్వన్, సుదర్శన్,వెంకటయ్య పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యార్థులకు తీవ్ర అన్యాయం
బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బడ్జెట్లో విద్యారంగానికి నిధులు కేటాయించకుండా అన్యాయం చేశారని వేలాదిమంది విద్యార్థులతో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ నుంచి ప్రిన్స్ చౌరస్తా వద్దకు ర్యాలీగా వచ్చి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగాన్ని తీవ్ర అన్యాయం చేసిందన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలో విద్యార్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో 5.5శాతం మాత్రమే విద్యకు నిధులు కేటాయించడం అన్యాయమన్నారు. కొఠారి కమిషన్ సూచన మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో 20శాతం నిధులు విద్యకు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, మధు, ఎండి నిహాల్, సిద్ధార్థ, వాసు, మణికంఠ, రమాదేవి, మల్లేశ్వరి, ఉదయ్ శ్రీ, విగ్నేశ్వరి, మనీషా పాల్గొన్నారు.

నవతెలంగాణ
సూర్యాపేట
గురువారం | మార్చి 20, 2025 | www.navatelangana.com

ఉపాధి హామీ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

100 రోజుల లోపు పనులు చేసిన కూలీలను మార్చి 31లోపు 100రోజులు పనులు పూర్తి చేయించి ఆత్మీయ భరోసా పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెమ్మికల్‌లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలకు వేసవిలో తగిన సౌకర్యాలు కల్పించాలని వడదెబ్బ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులకు కూలీల సంఖ్యను పెంచాలని అవసరం అయిన చోట పనులు గుర్తించాలన్నారు. అనంతరం స్థానిక జడ్పీ పాఠశాలలో ఎస్ఎస్‌సి పరీక్షల కోసం చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. వీరి వెంట ఎంపీడీవో హసీం, ఏపిఓ ఈశ్వర్ ఈ సి మెంబర్ అరుణ జ్యోతి, ఫీల్డ్ అసిస్టెంట్ అంజమ్మ ఉన్నారు.

వడదెబ్బపై అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-పెనపహాడ్



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బపై అవగాహనా కార్యక్రమాన్ని మండల టాస్క్ ఫర్స్ మీటింగ్ మండల వైద్యాధికారి స్రవంతి అధ్యక్షతన నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో లాలు, విద్యుత్ ఏఈ శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఏపీఓ రవి, ఏపీఎం అజయ్, ఐసీడీఎస్ సూపర్ వైజర్ హనీఫా, ఎంపీహెచ్ఈఓ చంద్ర శేఖర్ రాజు, పీహెచ్ఎన్ శశిరేఖ, ఎంపీహెచ్ఎస్ జానకమ్మ, ఏఎన్ఎం వీరమ్మ, స్టాఫ్ నర్స్ వినోద్, ఫార్మశిస్ట్ అనిల్‌లు పాల్గొన్నారు.

నేరస్తులపై కఠిన చర్యలు తప్పవు

- కేసును వేగంగా దర్యాప్తు చేస్తాం
- మల్టీ జోన్ 2 ఐజీపీ సత్యనారాయణ

నవతెలంగాణ-నూతనకల్

మాజీ సర్పంచ్ మంచు చక్రయ్య హత్య కేసులో నేరస్తులకు కఠిన చర్యలు తప్పవు అని మల్టీజోన్-2 ఐజీపీ సత్యనారాయణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని మీర్యాలలో మృతుని కుటుంబ సభ్యులను ఎస్పీ కొత్తపల్లి నరసింహతో కలిసి పరామర్శించి హత్యకు గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నేరస్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టమని ఈ హత్యకు ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న వారందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, జైలు శిక్షలు పడేలా కృషి చేస్తామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మంచు చక్రయ్యను సొంత బంధువులు అత్యంత పాశవికంగా హత్య చేయడం జరిగిందని, దీనికి సంబంధించి కుటుంబ సభ్యులు ఫిర్యాదు ఇవ్వగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో 19 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.. హత్యలో చురుకుగా పాల్గొన్న ముగ్గురు అల్లుళ్ళు పథకం ప్రకారం హత్య చేయడం జరిగిందని ఈ కేసు పోలీస్ శాఖ అత్యంత తీవ్రంగా తీసుకోవడం జరుగుతుందని



తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర డీజీపీ, రాష్ట్ర స్థాయి పోలీస్ అధికారులు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని, ఈ ఘటనకు సంబంధించి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని ఎవరైతే సంబంధం కలిగి ఉన్నారో వారందరిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. చాలా త్వరితగతిన కేసును చేదిస్తామని, ఇప్పటివరకు 9 మందిని అదుపులోకి తీసుకొని వారందరినీ విచారణ చేస్తున్నామని తెలిపారు. జిల్లా ఎస్పి నరసింహ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఐదు స్పెషల్ టీమ్స్‌ను ఏర్పాటు చేశామని, మిగతా వారందరినీ కూడా పట్టుకుంటామని అన్నారు. హత్యకు ఏ విధంగా పథకం తయారు చేశారనే విషయంను పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తాము అన్నారు. ఈ హత్యకు దారి తీసిన కార్యకలాపాలకు సంబంధించన వివరాలు కూడా అధికారుల దృష్టికి వచ్చినది, కనకటి వెంకన్న గ్రామములో భూముల అమ్మకాలు కొనుగోలు విషయంలో కలిగించిన ఇబ్బందులను కూడా బాధితులు మా దృష్టికి తీసుకువచ్చారు ప్రతిదీ కూడా దర్యాప్తు చేసి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. కనకంటి వెంకన్న చేసిన ప్రతి అఘాయిత్యాన్ని వెలికి తీస్తామని అన్నారు. ఈ కేసులో పోలీసు అధికారులు అలసత్వం వహిస్తే అలాంటి వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ విషమైన కొంతమంది పోలీసు అధికారులకు మెమోలు జారీ చేశామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న సమయంలో ఇలాంటి ఘటనలు జరగడం చాలా బాధాకరమని ఎవరు కూడా ఇలాంటి వాటికి పాల్పడకూడదని కోరారు. అలాగే ఈ కేసు దర్యాప్తును వేగవంతంగా చేసి శిక్షలు పడేలా కోర్టులో త్వరితగతిన వాదనలు జరిగేలా కృషి చేస్తామని అన్నారు. గ్రామస్తులు శాంతియుతంగా ఉండాలి, ఎలాంటి చర్యలకు పాల్పడవద్దు అని కోరారు. వారి వెంట అదనపు ఎస్పి నాగేశ్వరరావు, సూర్యాపేట డీఎస్పి రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, స్థానిక సీఐ శ్రీను, నాగారం సిఐ రఘువీర్, ఎస్ఐలు పోలీస్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

టీబీ రోగులు ప్రోటీన్ ఆహారం తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

టీబీ రోగులు ప్రోటీన్స్‌తో కూడిన ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జూవారి సిమెంట్ వారి సహకారంతో డీఎంహెచ్ఓ కోటాచలంతో కలిసి టీబీ రోగులకి ఫుడ్ బాస్కెట్ పంపిణి చేసి మాట్లాడారు. టీబి రోగుల కొరకు ప్రధాన మంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ (పియమ్ టిబి యమ్‌బిఎ)పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించటం జరిగిందని టీబితో ఇబ్బంది పడే వారు తప్పనిసరిగా 6 నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. టీబీ రోగులలో చాలా మంది పేదవారు ఉన్నారని వారికి సహాయం చేసేందుకు ఫార్మసి కంపెనీ లు, ఇండస్ట్రీస్ వారు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షయ్ మిత్ర గా ఉండాలని తెలిపారు. నిక్షయ్ మిత్రగా జూవారి సిమెంట్ సహకారం తో మేళ్లచెరువు మండలం లో 30 మంది రోగులకి కి ఒక నెలకి సరిపోను ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, 3 కేజీల బియ్యం, 30 గుడ్లు తో కూడిన ఫుడ్ బాస్కెట్ ని జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ మనోరమ, ప్రోగ్రాం అధికారిణి నాజీయా, పల్మానాలజిస్ట్ వెంకట పాపిరెడ్డి, జువారి సిమెంట్ ప్రతినిధులు జి ఎల్ వి రావు, పద్మ శ్రీ పాటిల్, తేజ పాల్గొన్నారు.

ఫారం -6,7,8లపై సందేహాలుంటే పిర్యాదు చేయాలి

ఫారం-6, 7, 8లపై ఏమైనా సందేహాలుంటే రాజకీయ పార్టీ ప్రతినిధులు పిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి సమావేశం నిర్వహించి మాట్లాడారు. బూత్ స్థాయిలో అన్ని పార్టీల ఏజెంట్‌ల జాబితాను త్వరగా అందజేయాలనీ సూచించారు. జిల్లాలో 29 నవంబర్ 2024 నుండి నేటి వరకు కొత్త ఓటు కోసం ఫారం-6లు 4,707 స్వీకరించగా 2,927 అంగీకారం తెలపగా 958 తిరస్కరణకి గురైనవి మిగిలిన 822 పెండింగ్ లో కలవని,ఓటు తొలిగించుటకు ఫారం-7 లు 2397 వచ్చాయని వాటిలో 1547 ఆమోదించగా, 275 తిరస్కరించామని మిగిలిన 575 పెండింగ్ లో ఉన్నాయని, మార్పులు చేర్పులు కొరకు ఫారం-8 లు 8439 వచ్చాయని వాటిలో 5689 ఆమోదం తెలపగా, 1233 తిరస్కరణ చేశామని మిగిలిన 1517 వివిధ దశలలో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. పోలింగ్ స్టేషన్ లలో ఏమైనా మార్పులుంటే ఎలక్షన్ కమిషన్ కి తెలియపర్చాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నుండి చకిలం రాజేశ్వరరావు, బి జే పి నుండి హబీబ్, బి ఆర్ ఎస్ నుండి సత్యనారాయణ,బి ఎస్ పి నుండి , సి పి ఐ (యమ్) నుండి, వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్, ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాసరాజు, డిటి వేణు పాల్గొన్నారు.

పొలానికి నీళ్లు పెట్టడానికి వెళ్లి వ్యక్తి మృతి

నవతెలంగాణ-గరిడేపల్లి

పొలానికి నీళ్ళు పెట్టడానికి వెళ్లిన రైతు కూలి విద్యుద్ఘాతంతో మృతి చెందిన ఘటన మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పొనుగోడు గ్రామానికి చెందిన నేలపట్ల సైదులు (32) బుధవారం ఉదయం తాను జీతం ఉన్న కటకం గోపయ్య పొలం వద్ద వరి పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్ళాడు. అక్కడ తెగి పడి ఉన్న ఎల్‌టి లైన్ చూసుకోక ఆ వైరుకు ప్రమాదవశాత్తు తన కాలికి తగిలి కరెంట్ షాక్ కొట్టి అక్కడికక్కడే చనిపోయాడు. సైదులు అన్న నేలపట్ల గురుమూర్తి ఫిర్యాదు మేరకు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ చలికంటి నరేష్ తెలిపారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరం లో అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం (ఏఓవిఎన్) క్రింద సూర్యాపేట జిల్లా ఎస్సీ కులాలకు చెందిన అర్హులైన విద్యార్థిని విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులకు ఉపకార వేతనంల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె.లత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి నేటి నుంచి మే19 వరకు ఈ పాస్ వెబ్ సైట్ https://telanganaepass.gov.in నందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

యువతిపై ఇద్దరు యువకులు లైంగికదాడి !

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్నేహంగా నటిస్తూ మాయమాటలు చెప్పి ఇద్దరు యువకులు తనపై లైంగికదాడికి పాల్పడ్డారని ఓ యువతి ఆరోపిస్తూ బుధవారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వివరాల్లోకెళితే పట్టణ పరిధిలోని తిలక్ నగర్ ఉంటున్న ప్రమోద్ కుమార్, లచ్చిమల్ల హరీష్ తనపై స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయం సమీపంలో లైంగికదాడికి పాల్పడ్డారని ఆరోపించింది. వీరిద్దరికీ మరో యువతి రోజ సహకరించినట్టు తెలిపారు. ప్రమోద్, రోజ, హరీష్‌లు తన ప్రయివేట్ వీడియోలు తీసి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తనను కొడుతున్నారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న కలెక్టర్



నవతెలంగాణ-మట్టపల్లి

మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామిని కుటుంబ సమేతంగా బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ దర్శించుకున్నారు. సాంప్రదాయ ప్రకారం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయకుమార్, కార్యనిర్వాణా అధికారి సిరికొండ నవీన్‌లు వేదమంతులతో స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కృష్ణానది ఒడ్డున శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం చాలా బాగుందని, ఆహ్లాద వాతావరణంలో కుటుంబ సమేతంగా తల్లిదండ్రులతో కలిసి దర్శించుకోవడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు,సిఐ చరమందరాజు, ఫణి భూషణచార్యులు, పద్మనాభచార్యులు దేవాలయం యొక్క విశిష్టత తెలిపారు.

ఆరు గ్యారంటీల అమలులో విఫలం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో వైఫల్యం చెందిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ సూర్యాపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి ఉచిత బస్సు మినహా మరే పథకం కూడా సక్రమంగా అమలుకు నోచుకోవడం లేదన్నారు. మండల వ్యాప్తంగా అనేక గ్రామాల్లో బోర్లు ఎండిపోయి మంచినీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి కి సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, మండల కమిటీ సభ్యులు నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, నాయకులు మందడి రామ్ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, కామల్ల లింగయ్య, మేకన బోయిన సైదమ్మ, పిండిగా జానయ్య, గుండాల పుల్లయ్య, పాముల కృష్ణ, చిట్లంకి యాదగిరి, రాములు, మల్లయ్య, వెంకన్న, పద్మ పాల్గొన్నారు.

మఠంపల్లి: స్థానిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్‌లు మాట్లాడుతూ మండలంలో అంతర్గత రోడ్లను వెంటనే మంజూరి చేయాలని, పల్లె వెలుగు బస్సులను అన్ని గ్రామాల్లో నడిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ జగన్ మోహన్ రెడ్డి, కే వెంకటరెడ్డి, పొడిచెట్టి రాము, పి జీవన్, శీను పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ పోరాట వీరనారి మల్లు స్వరాజ్యం



నవతెలంగాణ-సూర్యాపేట

వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం స్ఫూర్తిదాయకమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం సూర్యాపేట జిల్లాలోని స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో రైతాంగ సమస్యలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ తరానికి ఆమె ఒక స్ఫూర్తి అని ఆమె పోరాటం అందరికీ ఆదర్శం అని అన్నారు. తుపాకీ పట్టి నిజాం ను గడగడలాడించినా వీరవనిత మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు ఆలపించిన విప్లవ గేయాలు, సాంస్కృతిక కార్యక్రమాలు కార్యకర్తలను ఉత్సాహపరిచాయి. జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సభలో రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరి రావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జె.నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, కొప్పుల రజిత, మేకన బోయిన శేఖర్, ఎల్గూరి గోవింద్, ఫులుసు సత్యం, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మిట్ట గనుపుల ముత్యాలు, బెల్లంకొండ సత్యనారాయణ, కందాల శంకర్ రెడ్డి, బచ్చలకూర స్వరాజ్యం, రైతు సంఘం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవరం వెంకటరెడ్డి, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, త్రీ టౌన్ కార్యదర్శి చిట్లంకి యాదగిరి, సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి నాయకులు మద్ది అంజిబాబు, కాసాని కిషోర్, మేకన బోయిన సైదమ్మ పాల్గొన్నారు.



మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమించాలి: ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక బీసీ విద్యార్థినిల వసతి గృహంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఆమె స్ఫూర్తి ధైర్య సాహసాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, దీపక్, శ్రీకాంత్ యాతాకుల ప్రవీణ్, నాగమణి చందన సౌజన్య లెనిన సౌమ్య జాగృతి, శ్రీనిధి పాల్గొన్నారు.

రజాకార్లను ఎదురొడ్డి పోరాడిన వీర వనిత: సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
జిల్లా వ్యాప్తంగా మల్లు స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమాలు

రజాకార్లను ఎదురొడ్డి పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్య మని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ అన్నారు. మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్‌లో పార్టీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి అశోక్, దేవత్ కిషన్ నాయక్, బోళ్ల సోమిరెడ్డి, మోహన్ రెడ్డి, బంధు రుద్రమ్మ, చిత్రం భద్రమ్మ సోమగాని శంభయ్య, చల్లా శ్రీనివాస్, చల్లా శేఖర్, అర్వపల్లి పాల్గొన్నారు.

నూతనకల్: నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు మొట్ట మొదటి మహిళా దళకమాండర్ ఉక్కు మహిళ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం



ఆశయ సాధన కోసం చేయాలని రాష్ట్ర కమిటీ సభ్యుల కొలిశెట్టి యాదగిరిరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆమె మూడవ వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మండల నాయకులు బొజ్జ శ్రీను తోట్ల లింగయ్య కూసు సైదులు బత్తుల తిరుమలేష్ అల్లిపురం శ్రీను గజ్జల శ్రీనివాస్ రెడ్డి ఉప్పుల పరమేష్ బోనగిరి శ్రీకాంత్ బత్తుల లక్ష్మన్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ టౌన్: మల్లు స్వరాజ్యం గొప్ప పోరాట నేత అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి బ్రహ్మం,మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, శీలం శ్రీను,తంగెళ్ల వెంకట చంద్ర, తుమ్మకొమ్మ యెనా, తురక వీరయ్య, చిన్నం వీరమల్లు, రేపాకుల మురళి, శీలం వెంకన్న, ఎలక సోమ య్యగౌడ్, నక్కనబోయిన సాంబయ్య, ముసిని శంభయ్య, పంగా వెంకటి,దుగ్గి వేణు, చింతకాయల మల్లయ్య, ఇంటి తిరుపయ్య, ఉప్పతల గోవిందు, దుగ్గి నవీన్, బత్తిని అక్కమ్మ,గుండు పాపమ్మ, తురక ముట్టమ్మ, ప్రియాంక, దుగ్గి రేణుక, శీలం సావిత్రి, ఝాన్సీ, గోనెల వెంకటమ్మ, చింతకాయల గురవమ్మ,వంగా లక్ష్మి,చింతకాయల లక్ష్మీనరసమ్మ, శీలం సీతమ్మ పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: జీవితాంతం ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని రామచంద్రపురం గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) శాఖ ఆధ్వర్యంలో జలగం సత్తయ్య అధ్యక్షతన మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరుకు



ఏకలక్ష్మి సీనియర్ నాయకులు చెరుకు సత్యంలు స్వరాజ్యం చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మారం చంద్రారెడ్డి, పోదిల అంజయ్య, గ్రామ నాయకులు మండల రెడ్డి వెంకట్ రెడ్డి, నర్రా అంజయ్య, గుండ గాని మహేశ్వర్, అనంతుల అంజయ్య, జడ వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గుండ గాని బిక్షం, పగడోజు మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు చింతల సోమక్క, పేరెల్లి చంద్రయ్య పాల్గొన్నారు.

కోదాడటౌన్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ముందుండి పోరాటం చేసిన వీరనారి మల్లు స్వరాజ్యం అని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు అన్నారు. స్థానిక కోదాడ పట్టణంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ(ఎం)పట్టణ కమిటీ సభ్యులు దాసరి



శ్రీనివాస్. గొర్రె ముచ్చు మరియన్న. గంట నాగరాజు. ఏడుకొండలు ఏసోబు శరభంధ రెడ్డి వెంకన్న వీరభద్ర ఉపేందర్ సైదులు వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే.. నడిగూడెం మండల కేంద్రంలో మల్లు స్వరాజ్యం వర్ధంతిని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. నాటి నైజాం సర్కార్‌ని భూస్వాములని గడగడలాడించి వీరనారి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కోరట్ల శ్రీనివాస్, ఎస్కే లతిబాబు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కాసాని కిషోర్, మల్లెల వెంకన్న, వీరబోయిన సైదులు, శాఖ కార్యదర్శి అనంత కృష్ణయ్య, మామిడి వీరబాబు, తురక కనకం పాల్గొన్నారు.

పెనపహాడ్: భూమికోసం భుక్తి కోసం పోరాడిన వీర వనిత మల్లు స్వరాజ్యం అని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగకృష్ణ అన్నారు. లింగాల గ్రామంలో నిర్వహించిన మల్లు స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. స్వరాజ్యం ధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ ఎర్రజెండా ద్వారానే సమాజ మార్పు జరుగుతుందని ఆశించి ఓపక్క తుపాకి ఓపక్క ఎర్ర జెండా పట్టుకుని దళాలను ఏర్పాటు చేసి విరోచితమైన పోరాటాన్ని చేశారన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి రణపంగ బుచ్చి రాములు, డీవైఎఫ్ఐ మండల నాయకులు రణపంగ అనిల్, లొడంగి మధు, దేవయ్య, ఐద్వా నాయకురాలు సుజాత, లక్ష్మి పాల్గొన్నారు.

మునగాల: మల్లు స్వరాజ్యం వర్ధంతిని మునగాల నర్సింహుల గూడెంలో గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం, జూలకంటి విజయల క్ష్మీరైతు సంఘం జిల్లా ఉపాక్షులు దేవరం వెంకటరెడ్డి మాట్లాడారు. అంతకు ముందు ఆమె చిత్ర పటానికి పలువురు నాయకులు జోహార్లర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చందా చంద్రయ్య, బోళ్ళ కృష్ణారెడ్డి, సుంకర పిచ్చయ్య, డి ఉపేందర్, జి మల్లారెడ్డి, ఎన్ సైదులు, బి సుందరయ్య, ఎస్ నాగరాజు, గడ్డం వినోద్, నాగమ్మ, సాయమ్మ, రేణుక, మణెమ్మ సునిత పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్: స్వరాజ్యం అంటే వ్యక్తి కాదు మహా శక్తి ఆమె ఒక ఉద్యమ కిరణం అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్ అన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలో మల్లు వెంకట నరసింహారెడ్డి పాఠశాలలో మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత ,మండల కమిటీ సభ్యురాలు మేకనబోయిన సైదమ్మ ,కార్యదర్శులు నారాయణ వీరారెడ్డి ,కామల్ల లింగయ్య ,నల్ల మేకల అంజయ్య, మండల నాయకులు మందడి రాంరెడ్డిఖైరోజు బ్రహ్మాచారి, ఇమాంపేట మండల కార్యదర్శి నేరేడు కృష్ణారెడ్డి, పిల్లల మరి గ్రామశాఖ కార్యదర్శి ఈగ లింగయ్య, చింతలచెరువు పద్మ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎస్): మల్లు స్వరాజ్యం ఆశయ సాధనం కోసం కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిరె అప్పయ్య, గ్రామ కార్యదర్శి సానబోయిన ఉపేందర్‌లు పిలుపునిచ్చారు. మండలంలోని ఏపూరు గ్రామంలో స్థానిక అమరవీరుల స్మారక భవనంలో మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఎరుకల నాగరాజు శాఖ కార్యదర్శిలు నూకల గిరిప్రసాద్ రెడ్డి, వరికుప్పల మహేష్ ,నవిల రవి, నవిల లింగయ్య, అవిరె సాయి, నవిల సుదర్శన్ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని అమరవరం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ మాట్లాడారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో మల్లు స్వరాజ్యం ఎనలేని పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు షేక్ సైదా, నూకల లక్ష్మీనరసమ్మ, మాటూరి నరసింహాచారి, తంగేళ్ల గోపరాజు, శాఖ సభ్యులు తేనె సీతారాములు, కందుల వీరస్వామి, మేరా వీరస్వామి, శ్రీను, పున్నయ్య, ముక్కంటి ఉప్పరాజు, మహేష్, వీరస్వామి, మహేష్, నరసింహారావు పాల్గొన్నారు.

తుంగతుర్తి: మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మల్లు వెంకటనరసింహారెడ్డి భవన్లో మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాటి విజయమ్మ, మండల కమిటీ సభ్యులు పల్లా సుదర్శన్, జాజుగల్ల ముత్తయ్య ఉప్పుల సోమయ్య పాలబిందెల జానయ్య వెంకటరత్నం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పాలకీడు: మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ పగడాల మటేష్, మండల నాయకులు నన్నే పంగ రమేష్, పలంగి కృష్ణ పొదిలి సైదులు, మహిళా నాయకురాలు కందగట్ల భానుమతి పాల్గొన్నారు.

చిలుకూరు: నాడు మల్లు స్వరాజ్యం చేసిన పోరాటాలే నేడు సీపీఐ(ఎం) పార్టీకి బాటలుగా మిగిలాయని ఆ పార్టీ మండల కార్యదర్శి నాగాటి రాములు అన్నారు. బుధవారం మండలంలోని బేతవోలు గ్రామంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బత్తిని అలివేలు వెంకటయ్య, రైతు సంఘం అధ్యక్షులు నారసాని వెంకటేశ్వర్లు, బేతవోలు కార్యదర్శి పిల్లి వీరమల్లు, లింగయ్య గట్టు లింగయ్య గద్దపాటి కిరణ్ తురక నాగేశ్వరరావు నాఘటి నాగయ్య ముత్తయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి: మల్లు స్వరాజ్యం వర్ధంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మల్లు స్వరాజ్యం మహాశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎల్లంలా అవిలయ్య శిగ వెంకన్న నిమ్మనగోటి అబ్బులు శిగా రవి కొమ్ము విజయ్ బొడ్డు సైదులు మద్ది రాజయ్య వజ్జె సైదయ్య అరిగె నరేందర్పగిడిమర్రి శేఖర్, సిగ వినయ్ జమడ గుంట్ల కృష్ణయ్య బొల్లం జానయ్య కునుకు నరసయ్య మర్రి సైదులుపనస భద్రయ్య సంపత్ వెంకన్న జాటోత్ సుధాకర్ రామావత్ రాములు పాల్గొన్నారు.

3
నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
గురువారం | మార్చి 20, 2025 | www.navatelangana.com

బస్వాపూర్ గంధమల్ల రిజర్వాయర్ కోసం ప్రభుత్వ భూములను సేకరించాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా లోని బస్వా పూర్, గంధమల్ల రిజర్వయర్ కోసం, రైల్వే, ప్యాకేజీ 14కు సంబంధించిన పిల్ల కాలువలకు కావాల్సిన ప్రభుత్వ భూములను సేకరించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం మినీమీటింగ్ హాల్‌లో కలెక్టర్, అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి సర్వే ల్యాండ్ రికార్డ్స్, సర్వేయర్, ఇరిగేషన్,అధికారులతో రిజర్వయర్, కెనాల్స్, రైల్వే కోసం భూ సేకరణకు సంబంధించిన వాటిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలంలో సర్వే ల్యాండ్ కింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములను పర్యవేక్షించే బాధ్యత మీపై ఉందన్నారు. ప్రతి మండలంలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. సెంటుభూమిని కూడా అన్యాక్రాంతం కాకుండా చూడాలని సర్వేయర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డు అధికారి జగన్నాథరావు, ఎస్ఈ ఇరిగేషన్ శ్రీనివాస్,డిప్యూటీఇన్‌స్పెక్టర్, సర్వేయర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గుండ్లగూడెంలో పశువైద్యశిబిరం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ధన అభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 65 గర్భకోశ వ్యాధి నివారణకు పశువులకు చికిత్స అందించారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చైతన్య, పాలసంఘం చైర్మెన్ మైదం రంగయ్య, సూపర్వైజర్ భాను, గోపాలమిత్ర అశోక్, శ్రీకాంత్, సుధాకర్, కుమారస్వామి, స్వామి, రైతులు పంతుల రాములు, వెంకటొరెడ్డి, నరేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



విప్లవ కెరటం మల్లు స్వరాజ్యం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి

చిన్నతనం నుండే నిజాం, భూస్వామ్య దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా గెరిల్లా శిక్షణ పొంది శత్రువును తుదముట్టించిన ఘనశీలి,విప్లవకెరటం స్వరాజ్యం అని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎండి.జహంగీర్ అన్నారు. వీరనారీమణి మల్లు స్వరాజ్యం 3వవర్ధంతిని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలేసి అరుణాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ కఠినమైన నిర్బంధాన్ని సైతం లెక్కచేయక ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు.ప్రజాప్రతినిధిగా శాసనసభను వేదికగా చేసుకొని గళమెత్తి గ్రామాల అభివృద్ధికి బాటలు వేశారన్నారు.నేటి తరానికి స్వరాజ్యం జీవితం ఎంతో ఆదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు, కల్లూరి మల్లేశం, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, గడ్డం వెంకటేష్, సీపీఐ(ఎం) తుర్కపల్లి మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,భువనగిరి మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండమడుగు నాగమణి, పీఎన్ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటెపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, ప్రజానాట్యమండలి నాయకులు పాల్గొన్నారు.



భువనగిరిలో..

ప్రజా పోరాటాలు ద్వారానే మల్లు స్వరాజ్యంకు ఘనమైన నివాళి

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడమే మల్లు స్వరాజ్యంకు ఘనమైన నివాళి అని ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి అన్నారు. బుధవారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని భువనగిరి పట్టణంలోనిహౌసింగ్ బోర్డ్‌కాలనీలో స్వరాజ్యం చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఉద్యమాలలో ముందుకుసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు సునీత, మంజుల, కర్ణ, లక్ష్మి, శోభ, పావని, పద్మ, పల్లవి పాల్గొన్నారు.



చౌటుప్పల్‌లో..

మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం పనిచేయాలి

చౌటుప్పల్:తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, జిల్లా నాయకులు దోనూరి నర్సిరెడ్డి పిలుపునిచ్చారు. మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆమె తృతీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, రాగీరు కిష్టయ్య, మండల నాయకులు పల్లె మధుకృష్ణ, తడక మోహన్, పొట్ట శ్రీను, కొండె శ్రీశైలం, చీరిక సంజీవరెడ్డి, అలివేలు, ఆదిమూలం నందీశ్వర్, సప్పిడి రాఘవరెడ్డి, బత్తుల దాసు, బోయ యాదయ్య పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-మోటకొండూరు

బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదంపై యాదాద్రి భువనగిరి జిల్లా చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక సంస్థలు, విద్యా ఉద్యోగాలలో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వడానికి రాష్ట్ర శాసనసభలో ఆమోదం తెలపడం పట్లచేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు బుధవారం హర్షం వ్యక్తం చేశారు.రాష్ట్ర శాసనసభలో ఏకగ్రీవంగా చేసిన తీర్మానాన్ని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలోని బీజేపీ ఎంపీలు, మంత్రులు అందుకు చొరవ చూపాలని కోరారు.బీసీలకు విద్యా ఉద్యోగాలలో కల్పించిన విధంగా స్థానిక సంస్థలలో కూడా ఏబీసీడీ వర్గీకరణ చేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించాలని కోరారు.

నూతన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

నవతెలంగాణ-బొమ్మలరామారం

రైతుల సంక్షేమాన్ని ఎల్లవేళలా కోరుకుంటుంది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బాసారం బాబా అన్నారు.మండలంలోని కాజీపేట గ్రామంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సహకారంతో నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు.గ్రామ రైతులు ఎమ్మెల్యేకు ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ,పల్లెపాటి రాములు, కిషోర్‌గౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, నరసింహ, జెనెరెడ్డి, గుండ్ల నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-అడ్డగూడూరు

అసెంబ్లీలో ఎస్సీ (ఏబీసీ) వర్గీకరణ బిల్లును, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతగా మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం బాణాసంచా కాల్చి , స్వీట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా సీఎం రేవంత్‌రెడి చిత్రపటానికి కూడా పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు బొమ్మగాని అంజమ్మ, లక్ష్మయ్య, మోత్కూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి, సింగిల్ విండో వైస్‌చైర్మెన్ చెడే చంద్రయ్య, ఇటికాల చిరంజీవి, డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, పాశం సత్యనారాయణ, బాలెంల సైదులు, మందుల సోమన్న పొట్టేపాక బాలరాజ్ , మహిళా కాంగ్రెస్ నాయకురాలు వీరలక్ష్మి, వినోద, భూమమ్మ పాల్గొన్నారు.



సామాజిక సేవలు అభినందనీయం

నవతెలంగాణ-భువనగిరి

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ హమ్మద్,ఇస్తియాక్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి పట్టణంలోని ఇస్లాంపుర మసీదు వద్ద నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కామ్రాన్ హుస్సేన్ ఎండీ.మొఖ్తా ఎండీ సలీం,సయ్యద్ షకీల్ ఖాజాపాషా,కాఏరా నాజ్ రిదా నాజ్,ఇమ్రాన్ ఖాన్ మొఖ్తార్ అహ్మద్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మోటకొండూరు

మండలంలో బుధవారం సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సమస్యలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు పాల్గొని మాట్లాడుతూ మోటకొండూరు పట్టణ పరిధిలో డబుల్‌బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుచేసి లోవోల్టేజీ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ అధికారులను కోరారు.లోఓల్టేజీ సమస్యతో అన్ని రూములలో షార్ట్ సర్క్యులేషన్ అవుతుందని అక్కడి ప్రజలు భయాం దోళనతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఖాళీ చేస్తున్నారన్నారు.ప్రభుత్వ అధికారులు విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసింది కానీ వారికి మౌలిక వసతులు కల్పించడంలో చిన్నచూపు చూస్తుందన్నారు. మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్‌లోకి నీళ్లు వస్తే వరద లేకపోతే బురదమయంగా మారిందని, ప్రత్యామ్నాయంగా ఒక బోరు ఉంది కానీ అట్టి బోరు నుండి పైపు ద్వారా మిషన్ భగీరథ ట్యాంక్‌లోకి కనెక్షన్ కలిపితే నిరంతరం వాటర్‌సమస్య లేకుండా ఉంటుందన్నారు.ఇండ్ల చుట్టూ గడ్డి,పిచ్చిమొక్కలు పెరగడంతో పాములు, వివిధ రకాల చీడపురుగులు వస్తున్నాయన్నారు.గడ్డిని, పిచ్చిమొక్కలను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ పట్టణ కార్యదర్శి వడ్డెబోయిన మహేందర్, సహాయ కార్యదర్శి చెరుకు అనిల్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రజలు బెల్లంకొండ లక్ష్మిగంజి సంతోష,బోళ్ల పద్మ, గిరిబోయిన సుశీల, గోరంటి నర్సమ్మ, ఉండాడి నరసింహ,మేడోజి పారిజాత,దర్యాబి, సంధ్య, గట్టికొప్పుల అనిత తదితరులు పాల్గొన్నారు.



టెన్త్ విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-మోత్కూర్

విద్యార్థులు ధైర్యంగా ప్రశాంతమైన ఆలోచనలతో పదవ తరగతి పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మెన్ డాక్టర్ లక్ష్మీ నరసింహారెడ్డి కోరారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు రెడ్‌క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖ తరపున పరీక్షాప్యాడ్స్, పెన్నులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి రెడ్ క్రాస్ సొసైటీ మోత్కూరు శాఖ అధ్యక్షులు సత్యనాథ్ ప్రధాన కార్యదర్శి మెట్టు మంగేష్ ఉపాధ్యక్షులు ముప్పా వెంకటరెడ్డి కోశాధికారి బుస్సా రవి, డైరెక్టర్లు ఎస్ఎన్.చారి,అహ్మద్,ఉపాధ్యాయులు అరవిందరాయుడు, రాంప్రసాద్, రామకృష్ణ,లలితకుమారి, మంజుల, జింకల ప్రవీణ్ ,సుధీం కుమార్, కె.శ్రీనివాస్, స్వప్న, జయశ్రీ,రవీందర్‌రెడ్డి, విమలమ్మ, వెంకట రమణ,వెంకటాచారి, రవికుమార్,వెంకటేశ్వర్లు,శేషు, శంకర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీలక్ష్మి చందనకు అభినందనలు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని జనంపల్లి గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని శ్రీలక్ష్మి చందన జాతీయస్థాయి త్రో బాల్ పోటీలకు ఎంపిక కావడంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, యువజన కాంగ్రెస్ రామన్నపేట మండల అధ్యక్షులు బట్టే సంతోష్ కుమార్ అభినందించారు. తెలంగాణ త్రోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 16న రాష్ట్రస్థాయి త్రోబాల్ పోటీలు హైదరాబాద్‌లోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించగా ఈ పోటీలలో జనంపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని వెలుగు చంద్రశేఖర్, లింగమని కూతురు శ్రీలక్ష్మి చందన ఉత్తమ ప్రతిభను కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ పోటీలో ఎంపికైన విద్యార్థులు ఈనెల 28, 29, 30వ తేదీల్లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో బిలాయి జిల్లా లో జరగబోయే జాతీయస్థాయి త్రోబాల్ పోటీలలో పాల్గొననున్నారు. అభినందించిన వారిలో రామిణి రమేశ్ ఉన్నారు.

ఆశాలకు వేతనాలు పెంచాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో ఆశావర్కర్లకు బడ్జెట్ కేటాయించి ఆశా వర్కర్లకు వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు.ఆశావర్కర్లకు బడ్జెట్‌లో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా బడ్జెట్ కేటాయించాలని కోరుతూ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా ఉన్నాయని తెలిపారు.అనేక ఏండ్లుగా పట్టణాలు, గ్రామాల్లో వయోవృద్ధులకు, ప్రజలకు అందు బాటులో ఉంటూ సేవలు చేస్తున్నారన్నారు.దీంతోపాటు ప్రభుత్వం తీసుకొస్తున్న సంక్షేమ పథకాలన్నింటిని ప్రజల్లోకి తీసుకుపోయే విషయంలో ఆశాలు పనిచేస్తున్నారన్నారు.ప్రభుత్వాలు వారితో వెట్టి చేయించుకుంటున్నాయని విమర్శించారు. అర్హులను ఏఎన్ఎంలుగా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి లలిత, నాయకులు ఐలమ్మ జానకి, సంతోష, అనిత, పుష్పలు పాల్గొన్నారు.



ఆలేరు పెద్దవాగుపై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పెద్దవాళ్లు పై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఏ.ఎక్బాల్ డిమాండ్ చేశారు.ఆలేరు మండల కేంద్రంలో బుధవారం ఆ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పోరుబాట కార్యక్రమంలో భాగంగా శిథిలావస్థలో ఉన్న ఆలేరు పెద్ద వాగు పై ఉన్న బ్రిడ్జిని పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ నిజాం కాలంలో నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరిందని పేర్కొన్నారు.గతంలో అనేక సార్లు ఈ బ్రిడ్జి పై ప్రమాదాలు జరిగి అనేకమంది వికలాంగులుగా మారారని, ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ,అయినప్పటికీ పాలకులు ఆలేరు పెద్దవాడి పై బ్రిడ్జిని నిర్మించడంలో నిర్లక్ష్యం చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.ఆలేరు పట్టణానికి వ్యాపార నిమిత్తం వచ్చే ప్రజలు ఈ బ్రిడ్జి పై నుండి దాటడం కోసం అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. బ్రిడ్జినికి అవతల ప్రభుత్వ ఆసుపత్రి ,ఎంపీడీవో కార్యాలయం,వ్యవసాయ మార్కెట్ కార్యాలయాలకు వెళ్లేవారు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి ఉందని అన్నారు. వృద్ధులు వికలాంగులు ఈ బ్రిడ్జి దాటాలంటే ప్రాణగండం గా ఈ బ్రిడ్జి తయారైందని ఆయన అన్నారు.సిపిఎం పోరుబాట సందర్భంగా ప్రజా సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు.. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పెద్ద వాగు పై బ్రిడ్జిలు వెడల్పు చేయడం కోసం నిధులు వెచ్చించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు మోరిగాడి రమేష్, బొప్పిడి యాదగిరి ,కాసుల నరేష్, చెక్క పరశు రాములు , మోరిగాడి లక్ష్మణ్ ,ఎండి మతిన్, యాసారపు ప్రసాద్ ,ఎండి ఖలీల్ ,మాదాను నవీన్, కటకం సుదర్శన్ ,ఎండి అమీర్, బర్ల సిద్ధులు, ఘనగాని రాజు ,గాడి పెల్లి ప్రశాంత్ ,మోరిగాడి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ చూపాలి



నవతెలంగాణ-వలిగొండ

పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కారం చూపేందుకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహాలు డిమాండ్ చేశారు. బుధవారం వలిగొండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని సర్వేనెంబర్ 29లో నీటి ఏద్దడి ఏర్పడడంతో ఆ ప్రాంతంలో ఉండే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులుపడుతూ పక్కనున్న పంటపొలాల బావుల వద్ద నీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.వెంటనే నూతన మోటర్‌ను నిర్మించేందుకు ప్రత్యేకమైన ట్రాన్స్‌ఫార్మర్, విద్యుత్ లైన్‌ను వేయాలని, ఆ వార్డులో అసంపూర్తిగా ఉన్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.పట్ట ణంలో 12,14వ వార్డుల్లో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిండిపోయి నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని దీంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే పూడికతీత పనులు చేపట్టాలన్నారు.వలిగొండ పట్టణంతోపాటు మల్లేపల్లిలో అసంపూర్తిగా ఉన్న విద్యుత్ దీపాలను పూర్తిస్థాయిలో బిగించాలని డిమాండ్ చేశారు 1,2వ వార్డులతో పాటు పట్టణంలో వివిధ చోట్ల పైపులైన్లకు లీకేజీ ఏర్పడి నీరు వృథా అవుతుందని, వెంటనే లీకేజీలను అరికట్టాలని డిమాండ్ చేశారు.సాయినగర్‌లో భీమలింగం కాల్వకు ఇరువైపులా గోడలను నిర్మించాలన్నారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండలకమిటీ సభ్యులు,పట్టణ సహాయకార్యదర్శి నానాచర్ల రమేష్,నాయకులు వేములలక్ష్మయ్య, కర్నాటివెంకటేశం, శీలంఇందిర, పట్టణప్రజలు లక్ష్మీనారాయణ, దామోదర్‌గుప్తా,శ్రీనివాస్,శేఖర్, వెంకటేశం,పద్మ, సునీత, మంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌను

బీసీ కులగణన పూర్తి చేసి బిల్లును ఆమోదించడంతో సీఎం రేవంత్‌రెడ్డికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బుధవారం గొంగడి కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా కులగణన పూర్తి చేశారని పేర్కొన్నారు.బీసీ జనాభా లెక్క పక్కాగా తేల్చి విద్య, ఉద్యోగ,స్థానిక సంస్థల్లో బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి,ఆ కోటాకు చట్టబద్ధత కల్పించారన్నారు. తెలిపారు.అనంతరం బీసీ సంఘాల నాయకులు,బీసీ ప్రముఖులు, మేధావులు పలువురు కలిసి ధన్యవాదాలు తెలిపారు.



పత్రికా ప్రకటన

ఇందుమూలముగా చౌటుప్పల్ మండలం పీపల్‌పహాడ్ గ్రామ ప్రజలకు తెలియజేయునది ఏమనగా, నేను బొమ్మిడి సుజాత, భర్త: నర్సిరెడ్డి, వృత్తి: వ్యవసాయం, నివాసం: పీపల్‌పహాడ్ గ్రామం, చౌటుప్పల్ మండల నివాసిని తెలుపుట ఏమనగా, నేను పీపల్ పహాడ్ గ్రామములో వుండబడిన సర్వే నెం: 8, 17, 18, 19, 20, 48, 89, 100, 105 & 107 లోని విస్తీర్ణం ఎ. 3-27 గుంటలు (అక్షరాల మూడు ఎకరముల ఇరవై ఏడు గుంటలు) ఇట్టి హద్దులతో - తూర్పు : సికిలంమెట్ల సోమయ్య మరియు వారి కుమారులు, పడమర : యానగండితండ రోడ్డు ఉత్తరం: సికిలంమెట్ల విజయలక్ష్మీ, భర్త: శ్రీనివాస్ దక్షిణం: రోశనగారి మల్లేశం మరియు వారి కుటుంబ సభ్యులు : ఒరిజినల్ పట్టా దారుడైన సికిలంమెట్ల రాములు, తండ్రి: గోపాలం మరియు వారి కుమారుడు సికిలం మెట్ల శ్రీనివాస్, తండ్రి: రాములు గారలు రిజిష్టి జి.పి.ఏ. డాక్యుమెంట్ నెం: 715/2016, తేది: 03-02-2016 నాకు చేసియున్నారు. అట్టి డాక్యుమెంట్ ద్వారా పైన తెలిపిన హద్దులతో నేను సేల్ డీడ్ చేసుకొని 2016 నుండి సర్వ సంపూర్ణ యాజమాన్యపు హక్కులతో పాస్‌బుక్, టైటిల్ డీడ్ పొంది అన్ని రెవెన్యూ రికార్డులలో నా పేరు నమోదు చేసుకుంటిని. నాకు అమ్మిన వారికి పై నెంబర్లపై ఎ.3-27 గుంటలకన్నా అధనంగా శ్రీనివాస్ గారికి గానీ రాములు గారికి గానీ అధనపు భూమి లేదు. అమ్మినప్పటికి సికిలంమెట్ల శ్రీనివాస్ మరియు ఇతరులు నా భూమిపైకి అడ్డువస్తున్నారని జూనియర్ సివిల్ జడ్జ్, చౌటుప్పల్ కోర్టు వారి నుండి పర్మనెంట్ ఇంజక్షన్ ఆర్డర్, డిక్రీ మరియు జడ్జిమెంట్ పొందినాను. అట్టి దావా నెం: 476/2021 అనునది పై నెంబర్లపై హద్దులతో సహా పర్మినెంటు ఇంజక్షన్, డిక్రీ మరియు జడ్జిమెంట్ ఇవ్వనైనది. కావున, ఎవరైనా పై హద్దులతో ఉన్న భూమిపైకి అడ్డువచ్చినచో వారిపై చట్ట పరమైన సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకొందునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

sd/- T. SOMESHWER, M.sc, LLB
ADVOCATE & NOTARY
Appointed by The Govt of TG
GOMs No. 747/11
#16-2-741/B/47, ASMAN GADH,
MALAKPET, HYDERABAD -
500 036 Cell: 91336 75029

వల్లభమిల్క్ పరిశ్రమ కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

మండలంలోని తూప్రాన్‌పేట శివారులో గల వల్లభ మిల్క్ ప్రొడక్ట్స్ ప్రయివేట్ లిమిటెడ్ కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ గ్రామ ప్రజలు, బాధిత రైతులు బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వల్లభ కంపెనీ విడుదల చేస్తున్న కాలుష్య జలాలతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యేకు వివరించారు. పరిశ్రమ నిర్వాహకులు కాలుష్య జలాలను బోరుబావుల ద్వారా భూగర్భంలోకి వదలడం వల్ల పరిసర ప్రాంతంలోని వ్యవసాయ బోర్ల నీరు పంటలకు పనికిరాకుండా పోయిందన్నారు. ఆ నీటిని పంటలకు వినియోగిస్తే పూర్తిగా ఎండిపోతున్నాయని, ఆ నీటిని తాగి పశువులు సైతం మృత్యువాతపడుతున్నాయని తెలిపారు. సుమారు ఐదేళ్లుగా ఆ పరిశ్రమ కాలుష్యంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. కాలుష్యంపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు కాలుష్య నియంత్రణ మండలి అధికారుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఫిర్యాదు చేసినప్పుడు వచ్చి నీటి నమూనాలు తీసుకువెళ్లడం, ఆ నీటిలో విష కారకాలు ఉన్నట్టు ఆ పరీక్షల్లో తేలినప్పటికీ పరిశ్రమపై చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 17న కంపెనీ పరిశీలనకు వెళ్లిన మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, సీపీఐ(ఎం) మండలకార్యదర్శివర్గ సభ్యులు బొజ్జ బాలయ్యలపై కంపెనీ యాజమాన్యం దౌర్జన్యంగా దాడి చేయించిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.కాలుష్యంతో గ్రామస్తులను నష్టపరచడమే కాకుండా దాడులకు దిగుతున్న వల్లభ కంపెనీ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకొని, పరిశ్రమను మూసివేయించాలని గ్రామ ప్రజలు, బాధిత రైతులు ఎమ్మెల్యేను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, ముప్ప జంగారెడ్డి, చెంచల శ్రీనివాస్, వర్కారి యాదయ్య, గంధం ఆంజనేయులు, చిమ్ముల వెంకట్‌రెడ్డి, వర్కారి రాములు, పరిదం శేఖర్, చెంచల మల్లేశ్, బాతరాజు నర్సింహా, ఏనుగు జైపాల్‌రెడ్డి, వర్కారి బాలకృష్ణ, బక్కతట్ల అయిలయ్య, పరిదం సురేశ్, రమణ, గంధం శంకర్, బాతరాజు శ్రీశైలం, వర్కారి భానుచందర్, గంధం లింగస్వామి, కంకణాల సాయి పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి... ఉన్నత శిఖరాలు చేరాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మండల విద్యాధికారి పి. ప్రభాకర్ ఆకాంక్షించారు. జూలూరు ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన పాఠశాల వార్షికోత్సవంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామపెద్దలు యాకరి నర్సింగరావు, పాటి సుధాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



26న హుండీల లెక్కింపు

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండలంలోని వెంకటాపుపురం గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహాస్వామి ఆలయంలో గల హుండీలను ఈనెల 26వ తేదీ బుధవారం లెక్కిస్తామని ఆ ఆలయ కమిటీ చైర్మెన్ కొమ్మారెడ్డి నరేష్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణ అధికారి మోహనబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పదో తరగతి పరీక్ష ఏర్పాట్లపై జూమ్ మీటింగ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

ఈ నెల 21 నుండి జరగబోవు పదవ తరగతి పరీక్ష ఏర్పాట్లపై మండల విద్యాధికారులు, పరీక్ష సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో కలెక్టరు హనుమంతరావు జూమ్ మీటింగ్ ద్వారా రివ్యూ నిర్వహించారు.సమావేశంలో 10వ తరగతి పరీక్షలు సజావుగా జరగడానికి చేసిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు సూచనలు చేశారు.ఈ మీటింగ్‌లో జిల్లా విద్యాశాఖాధికారి కె.సత్యనారాయణ, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్‌గవర్నమెంట్ ఎగ్జామ్స్ రఘురాంరెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

లింగోజిగూడెం శ్మశానవాటికను పరిరక్షించాలి

- రజకసంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని శ్మశానవాటికను పరిరక్షించాలని రజక సంఘం జిల్లా అధ్యక్షులు బాతరాజు దశరథ డిమాండ్‌చేశారు. సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం వారు గ్రామంలోని సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మశానవాటికకు ప్రహరీ నిర్మించాలన్నారు. అంత్యక్రియలు నిర్వహించడానికి శ్మశానవాటికను నిర్మించి, స్నానాల గదులు, వాటర్ ట్యాంకులు ఏర్పాటుచేయాలన్నారు. డ్రయినేజీ సమస్య పరిష్కరించాలన్నారు. అర్హులైన ప్రజలకు రేషన్‌కార్డులు, పింఛన్లు,ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, నాయకులు పర్నె ధర్మారెడ్డి, భావండ్లపల్లి స్వామి, పద్మ, తొర్పునూరి వెంకటేశ్, మహేశ్ పాల్గొన్నారు.



జౌళి శాఖ ఏడీ శ్రీనివాస్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ శ్రీనివాస్‌ను బుధవారం చేనేత కార్మిక సంఘం సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. చేనేత కార్మికులను ఆర్థికంగా నిలదుక్కుకునేందుకు ఆదుకోవాలని సందర్భంగా ఏడీని కోరారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ చింతకింది మల్లేశం, గట్టు రాజు, మెరుగు శ్రీధర్, ఎలగందుల సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని ఇండియన్ ప్రిన్సెస్ స్కూల్ (ఐ.పి.ఎస్) లో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో యుకెజి విద్యార్థులు, చిన్నారులు ప్రత్యేక దుస్తులు (రోబ్స్) ధరించడంతో అందరినీ ఆకట్టుకున్నారు. యుకెజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ జ్యాన్సెస్ చేతుల మీదుగా గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యాన్సెస్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలంటే క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదల ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధ మరియు విద్యార్థిని,విద్యార్థులు తదితరులున్నారు.

పదోతరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : ఎంఈఓ

నవతెలంగాణ-దామరచర్ల

మండలం లో పదోతరగతి పరీక్షలు ఈ నెల 21 నుండి వచ్చేనెల 3 వరకు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల విద్యాధికారి ఎం .బాలాజీ నాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరచర్ల, గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల దామరచర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండ్రాపోల్ ల లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ మూడు కేంద్రాలలో 467 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల తహసిల్దార్ ఆదేశానుసారం పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని,పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద భద్రత ఏర్పాట్లు, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

బడ్జెట్ సమావేశాల్లోనే ఆశాలకు 18వేల కనీస వేతనం నిర్ణయించాలి

సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



కాంగ్రెస్ ఆశాలకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానం అమలు చేయాలని లేదంటే ఆశాల పోరాటం ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ హెచ్చరించారు. బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రూ .18,000 లు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం నల్గొండ కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. గేటు ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నానుద్దేశించి చినపాక లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరిస్తామని, ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18 వేలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా ఆశాల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని ఎన్నిసార్లు ప్రభుత్వానికి అధికారులకు వినతి పత్రాలు ఇచ్చిన కనీసం చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలకనుగుణంగా వేతనాలు పెంచాలని ఆశాలు పోరాడుతుంటే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న హక్కులను కాలరాస్తుందని అన్నారు.45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులు ప్రకారం 26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం మాట్లాడుతూ కరోనాకాలంలో ఆశాల శ్రమను గుర్తించిన వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆశా వర్కర్లు గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది.కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఎన్ హెచ్ ఎం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తుదన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న పి హెచ్‌సిల ముందు ధర్నాలు, 24న చలో హైదరాబాద్ కు ఆశాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి మహేశ్వరి,టీ వెంకటమ్మ సిఐటియు జిల్లా నాయకులు పెంజర్ల సైదులు, పోలే సత్యనారాయణ, బైరం దయానంద్,అవుట రవీందర్ అశా యూనియన్ నాయకులు రమావత్ కవిత, కె శైలు, విమల పుష్పలత, ఎస్ జయమ్మ స్వర్ణ, పార్వతమ్మ, ప్రేమలత, బి అనూష, ధనలక్ష్మి, కె సునీత, వీరభద్రమ్మ, మంగతాయి తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు అనుక్షణం కృషి

మల్టీజోన్-2 ఐజీ సత్యనారాయణ

నవతెలంగాణ-సూర్యాపేట



శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని, దీనికి పౌరులు భాగస్వామ్యం కావాలని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ అన్నారు. బుధవారం స్థానిక యస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పి నరసింహతో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే వారిపై నిగా ఉంచాలని పేర్కొన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అనుక్షణం పర్యటిస్తూ ప్రజలతో మమేకమై శాంతియుత సమాజంలో పౌరుల, ప్రజల పాత్రపై, అసాంఘిక చర్యల నిరోధం, సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈనాటి సమాజంలో ఆధిపత్యం కోసం దాడులు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయమని, ఇది చట్టరీత్యా నేరం అన్నారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠినమైన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సందర్భంగా గ్రామాల్లో, పట్టణాల్లో, కాలనీలలో ప్రశాంత వాతావరణన్ని నెలకొల్పడం కోసం పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని తెలిపారు. సమస్యలు ఉంటే చట్టపరిధిలో పరిష్కరించుకోవాలని కోరారు. సమాజంలో అల్లర్లు, అరాచకాలు సృష్టిస్తామంటే పోలీసులు చూస్తూ ఊరుకోరని, అలాంటి వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. సమస్యలు సృష్టించే వారిపై రౌడీషీటర్స్ పై ప్రత్యేకంగా నిఘ ఉన్నదని తెలిపారు. పౌరులు అందరూ చట్టానికి లోబడి నడుచుకోవాలని ఐ జి సత్యనారాయణ అన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో...ప్రజా ఉద్యమాలు చేయాలి



వర్ధంతి సభలో నేతలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు అమరజీవి కామ్రేడ్ మల్లు స్వరాజ్యం చేసిన ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు బుధవారం స్థానిక ఆ పార్టీకార్యాలయంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభ నిర్వహించారు ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ పార్టీ సీనియర్ నాయకులు నూకల జగదీశ్ చంద్ర అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ నాడు దొరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నడిపారని గుర్తు చేశారు. ఆయుధాన్ని చేత పట్టి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు నడిపి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. రజాకాలను దొరలకు, భూస్వాములకు ఆనాడే దడ పుట్టించి వీరవనితగా నిలిచారని చెప్పారు. నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజా ఉద్యమాలకు పునాదివేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగా రెడ్డి, పాదూరీ శశిధర్ రెడ్డి, రేమిడల పరుశు రాములు, పోలేబోయిన వరలక్ష్మి, గాదె పద్మ, ఆయూబ్, స్వరాజ్యం మనవడు మల్లు వంశీ రెడ్డి, నాయకులు సత్యనారాయణ రావు, తిరుపతి రామ్మూర్తి, గోవర్ధనా, లక్ష్మీ నారాయణ, కోటి రెడ్డి, అరుణ, బీబమ్మ, కరిమున్నిసా బేగం, పిల్లుట్ల సైదులు, కోడి రెక్క మల్లయ్య, కౌసల్య, కరీం, వెంకన్న, ఉన్నం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల: పేదల పక్షాన నిలబడి, నిజాం నవాబు పాలనను సవాల్ చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం జీవితం నేటి మహిళలకు ఆదర్శం ప్రాయమని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. బుధవారంస్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన మల్లు స్వరాజ్యం వర్ధంతి సభలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. బొబ్బిలి సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు అరూరి శ్రీను, ఐతరాజు నర్సింహా, యాదయ్య, అక్కెనపల్లి నాగయ్య,జిట్ట స్వామి, గుడిసె లక్ష్మీనారాయణ, ఏళ్ల మారయ్య, పాలమాకుల అర్జున్,రుద్రారపు పార్వతమ్మ,కడగంచి అండాలు, నారాయణ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నార్కట్ పల్లి: మండలంలో బస్టాండ్ సెంటర్లో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్నమాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, కుమ్మరి శంకర్, ఆమనగంటి ఐలయ్య, దండు రవి, కట్ట రామచంద్రం, అర్థం శ్రీను, మిరియాల రాములు, ఆమనగంటి గోపి తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగాఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, నాంపల్లి రమణ, పగిళ్ల యాదయ్య, పేరుమండ్ల కృష్ణ , మరియమ్మ, రవితేజ, కల్పన, పూజ, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

కేతపల్లి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరనారి మల్లు స్వరాజ్యం అని సిపి(ఐ)ఎం జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్ లో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులఅర్పించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్తుమరయ్య కోట లింగయ్య చెవుగోని నాగయ్య వంగూరి వెంకన్న పాల్గొన్నారు.

నకిరేకల్ : మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకొని శాలిగౌరారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చలకానిమల్లయ్య సహాయ కార్యదర్శి మక్క బుచ్చి రాములు, నాయకులు కల్లూరి లింగయ్య, సైదుల శీను, సిరిపంగి రాములు, బల్లెం వెంకటయ్య, కూరం వేంకటమ్మ, కుమార్, అరవింద్, బల్లెం సంపత్ జి. శివ పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణకేంద్రంలోని నర్రా రాఘవరెడ్డి భవనంలో మల్లుస్వరాజ్యం వర్ధంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు పూలమాల లేసి జోహార్లు అర్పించారు. . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సాకుంట నరసింహ, చెన్నబోయిన నాగమణి, ఒంటెపాక కృష్ణ, కొప్పుల అంజయ్య, బి ఇందిర, పాలడుగు పరమేష్, బండమీది ఎల్లయ్య, ఏర్పుల రాజేశ్వర్, పన్నాల శశికళ, జమదగ్ని, శ్రీను, చందు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో

మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు చెన్నబోయిన నాగమణి, బహు రోజు ఇందిర ,పట్టణ అధ్యక్షురాలు పన్నాల శశికళ, ప్రతినిధులు మహేశ్వరి, నీలిమ, నాగమణి, నాగలక్ష్మి, దివ్య, నందిని, ప్రియాంక పాల్గొన్నారు.

చండూరు : గట్టుప్పల మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి ని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఆ పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్, ముసుకు బుచ్చిరెడ్డి, కర్నాటి వెంకటేశం, పెదగాని నరసింహ, నల్లవెల్లి బిక్షం, పసుపుల చెన్నయ్య, దుబ్బాక సాయిలు, మొద్దు గాలయ్య, అబ్బాయ్య, ఖమ్మం రాములు, కర్నాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

క్లాక్‌టవర్ : తిప్పర్తి మండల కేంద్రం లోని నర్రా రాఘవరెడ్డి భవనంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి మన్నెం బిక్షం, మండల మండల కమిటీ సభ్యులు ఆకిటి లింగయ్య పోకల శశిధర్ మంత్రల ప్రతాప్ రెడ్డి శరత్ శంకర్ ఝాన్సీ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : రజాకార్లను గడగడలాడించి భూమికోసం భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత మల్లు స్వరాజ్యం మూడో వర్ధంతిని బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల ఆధ్వర్యంలో నిర్వహించారు.పలువురు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య, మండల కమిటీ సభ్యులు నీలకంఠం రాములు, దామెర లక్ష్మి,సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ రాఘవేంద్ర, జిల్లాకుల లింగస్వామి, వెంకటయ్య, బక్కయ్య, రాములు, రవి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిడమనూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, మాజీ పార్లమెంట్ సభ్యుల్ మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండలంలోని వేంపాడులో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరు కోటేష్, మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, కొంచెం శేఖర్, వెంపటి మహేష్, నడ్డి నాగరాజు, కూడలి నాగరాజు, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ఎండిన వరి చేలకు ఎకరాకు రూ. 30 వేల నష్టపరిహారమివ్వాలి

రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-మునుగోడు



ఎండిన వరి పంట పొలాలకు నష్టపరిహారం ఒక ఎకరానికి 30 వేలు రూపాయలు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బండ శ్రీశైలం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన వరి సాగు భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో సాగుచేసిన వరి పంట చేతికొచ్చే సమయంలో పంటకు సరిపడా నీళ్ళ లేకపోవడంతో వరి పంట పూర్తిగా ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయినారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పంట సహాయం రైతు భరోసా మూడు విడుదలగా పెండింగ్లో ఉండడంతో రైతులు ప్రైవేటుఅప్పులు తెచ్చి,ఆరుగాలం కష్టపడి సాగుచేసినపంట పొలాలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాలలోవ్యవసాయ అధికారులు,రెవెన్యూ అధికారులుగ్రామాలను సందర్శించి పంటల వారీగా, రైతుల వారిగానష్టపరిహారం అంచనా వేసిఎకరానికి వరి పంట పొలాలకు 30 వేల రూపాయలు, మిర్చికి 40 వేల రూపాయలునష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నష్టపోయిన రైతులందరికీపంట రుణమాఫీ చేయాలని, తిరిగి విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలనిఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గొర్ల, మేకల పెంపుకు దారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాగర్ల మల్లేష్, యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మిర్యాల భరత్ , సిఐటియు మండల కన్వీనర్ వరుకుప్పల ముత్యాలు, యాసరాని శ్రీను రైతు సంఘం మండల కార్యదర్శి వేములంగ స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు యాట యాదయ్య , లింగస్వామి ఉన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు

నవతెలంగాణ-నూతనకల్

హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కోలిశెట్టి యాదగిరి రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్షలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను వెంటనే అమలు చేయాలని అన్నారు. మండల వ్యాప్తంగా ఉన్న స్థానిక సమస్యలైనా మండల కేంద్రంలో బస్ షెల్టర్ నిర్మాణం, మండల కేంద్రం నుండి వెంకేపల్లి గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు ఐదు వేల ఎకరాల పొలాలు ఎండు తున్నాయని ఎస్సారెస్పీ నీటిని తక్షణమే ఇరువై రోజుల పాటు సామర్థ్యంను పెంచి చివరి ఆయకట్టు కు అందేలా నీటి ని విడుదల చెయ్యాలని కోరారు. ఎండిన పొలాలకు ఎకరాకు 25 వేలు నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. అనంతరం తసిల్దార్ శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి మండల నాయకులు బత్తుల జానార్ధన్ తోట్ల లింగయ్య బొజ్జ శ్రీను తిరుమలేష్ కూసు సైదులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి నడిపి లింగయ్య కృష్ణా రెడ్డి బోనగిరి లింగయ్య పులుసు రాధాకృష్ణ పాల్గొన్నారు.

వరిచేలను పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-దామరచర్ల



మండల పరిధిలోని కొండ్రపోలు గ్రామంలో వరి పొలాలను వ్యవసాయ అధికారులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరి లో మెడ విరుపు తెగులు సోకినట్లు గమనించారు. దీని నివారణకు ట్రైసైక్లోజోల్ 0.6గ్రాముల చొప్పున పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యం. ఋషేంద్రమని, వ్యవసాయ విస్తరణ అధికారి అజ్మీర, రైతులు వై చిన్న సైదులు, గంగరాజు, శ్రీకాంత్, రమేష్ ,కోటయ్య ,సతీష్ ,పాల్గొన్నారు.

హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

21 చలో హైదరాబాద్ ఇందిరాపార్కు దగ్గర మహాధర్నా

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను ప్రభుత్వ 4వతరగతి ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీంలి డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ హమాలీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఇందిరా నగర్ గోడౌన్ లో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న హమాలీలందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పీఎఫ్ ,ఈఎస్ఐ ,ప్రమాద బీమా సౌకర్యం, 50 సంవత్సరాల నిండిన హమాలి కార్మికులకు రూ.6000 పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పట్టణ నాయకులు అవుట రవీందర్, తెలంగాణ బేవరేజ్ కార్పొరేషన్ హమాలి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జేరిపోతుల సైదులు, కార్యదర్శి లింగయ్య ,ఉపాధ్యక్షులు క్యాస రమేష్ ,కోశాధికారి తోర్పునూరి ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

ఐదుగురికి మించి గుమికూడవద్దు

ఎస్పి కె.నరసింహ

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో జరిగే 10వ తరగతి పరీక్షల నేపథ్యంలో పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు సెక్షన్ 163 బిఎన్‌యస్‌యస్ యాక్ట్-2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ కె.నరసింహ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు పేర్కొన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్షలకు కంగారుగా వెళ్ళవద్దని సమయానికి బయలుదేరాలని రోడ్డు ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలని కోరారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10వేల వేతనమివ్వాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా తమ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ.10వేల వేతనం అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సంఘం (సిఐటియు) జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఏడి ఏ రామాచారికి కార్మికుల సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఎనిమిది నెలలుగా గుడ్ల బిల్లులు, మూడు నెలల నుండి వేతనాలు, విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని దీంతో కార్మికులకు అప్పుల పాలవుతున్నారని తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ యూనియన్ జిల్లా నాయకులు మహేశ్వరపు మంగ, కె సైదమ్మ, ఎస్ దేబోరా, బి వెంకటమ్మ, స్వాతి, బి ఎంకమ్మ, సి హెచ్ పార్వతమ్మ, లింగమ్మ, సైదమ్మ, గద్దపాటి యాదయ్య, ఇందిరా, కట్ట అంజయ్య, వసంత తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రిని పంపిణీచేసిన వేముల పుష్ప

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఫలితాలతో పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తేవాలని వారు కోరారు.

విద్యారంగాన్ని విస్మరించిన బడ్జెట్

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట



ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, మొక్కుబడిగా నిధులను కేటాయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం స్థానిక 60ఫీట్ రోడ్డుల్లో బడ్జెట్ ప్రతులను దహనం చేసి మాట్లాడారు. పాలకులు మారినా పరిపాలన విధానం మారడం లేదన్నారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ పూర్తిస్థాయిలో విడుదల కాలేదన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల కాకపోవడంతో అర్థాకలితో అలమటిస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్స హించడమే లక్ష్యంగా ప్రభుత్వ విద్యారంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొఠారి కమిషన్ చెప్పినట్లుగా దేశ జీడీపీలో 6 శాతం, కేంద్ర బడ్జెట్లో 10శాతం రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులు కేటాయించడంలో కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు వైఫల్యం చెందు తున్నాయని విమర్శించారు. నేడు ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లో కేవలం 7.57శాతం నిధులు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు చిత్తశుద్ధితో విద్యారంగాన్ని బలోపేతం చేయాలని లేని పక్షంలో రాష్ట్ర దేశవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అక్కినపల్లి వినయ్, దీపక్, సంతోష్ అరుణ్ నాని అజయ్, వేణు మధు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం

క్లాక్‌టవర్ : కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణకు శాసనసభ ఆమోదం తెలపడంతో హర్షం వ్యక్తం చేస్తూ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నల్గొండ పట్టణంలో సంబరాలు నిర్వహించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉత్తంకుమార్ రెడ్డి,దామోదరం రాజనర్సింహలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోడ స్వామి, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకుడు గండి చెరువు వెంకన్న గౌడ్, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు దుబ్బ అశోక్ సుందర్,కత్తుల కోటి, పోలే జయ కుమార్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు పాల్గొన్నారు.

ఆందోల్ మైసమ్మ హుండీ ఆదాయం రూ.13.76 లక్షలు

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



శ్రీ ఆందోల్ మైసమ్మ హుండి లెక్కింపు దేవాలయ పాలకవర్గ అధ్యక్షులు చిలుకూరి మల్లారెడ్డి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించామని దేవాలయ కార్యనిర్వాహక అధికారి ఎస్.మోహన్‌బాబు తెలిపారు.బుధవారం దండుమల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయ ప్రాంగణ ఆవరణలో 115 రోజుల హుండీలను లెక్కించగా 13,76,523 రూపాయలు భక్తులు కానుకల రూపంలో హుండీలో వేశారన్నారు.ఈ నిధులను దేవాలయ అభివృద్ధి కోసం ఖర్చు పెడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డివిజన్ దేవాదాయ శాఖ పరిశీలకులు వెంకటలక్ష్మి, ధర్మకర్తలు బుర్ర స్వామిగౌడ్,కంచర్ల ప్రవీణ్‌రెడ్డి, అత్తాపురం అంజిరెడ్డి,గుండ్ల అశోక్, చిట్టంపల్లి జంగయ్య, ఎల్లంకి రమేష్‌చారి ,ఈడ్దుల పరమేష్‌యాదవ్, చేపూరి మహేష్,పబ్బు కిరణ్‌గౌడ్,సంగెం యాదమ్మ, ఎలువర్తి రవీందర్, అర్చకులు శివప్రసాద్ శర్మ, జూనియర్ అసిస్టెంట్ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో యువత పోరాడాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య**

నవతెలంగాణ-క్లాక్‌టవర్



మల్లు స్వరాజ్యం లేకపోవడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు సిపిఎం జిల్లా నేతలు తెలంగాణా సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మృతి సిపిఎం, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నారి ఐలయ్య పేర్కొన్నారు. బుధవారం మూడవ వర్ధంతి సందర్భంగా దొడ్డి కొమురయ్య భవనంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు ర్పించారు. అనంతరం జరిగిన సభలో లితుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూలి మల్లు స్వరాజ్యం కమ్యూనిస్టు సిద్ధాంతాలను దృఢంగా నమ్మి 16 ఏళ్ళ వయస్సులో ఉద్యమంలోకి వచ్చారన్నారు. తెలంగాణలో భూమి, భుక్తి, వెట్టిచాకిరి, బానిసత్వానికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో ఆమె పాల్గొన్నారన్నారు. తర్వాత కాలంలో గెరిల్లా పోరాటంలో మహిళలను చేర్చుకోవటం, వారికి శిక్షణ



ఇవ్వటంలో ఆమె కీలక పాత్ర పోషించారన్నారు. రాష్ట్రంలో సారా వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజా సమస్యలపై వాణి వినిపించారన్నారు. శాసనసభలో సైతం ఆమె అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వాలు గడగడలాడేవన్నారు. నైజాం నవాబు పాలనలో అరాచకాలు, రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమాన్ని మల్లు స్వరాజ్యం ముందుండి నడిపించారన్నారు. వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటంలో కామ్రేడ్ మల్లు స్వరాజ్యం తుఫాకీ పట్టి నైజాం సంస్థానానికి వ్యతిరేకంగా ప్రజాకారులకు సింహస్వప్నంగ నిలబడ్డారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రజా ఉద్యమాల నిర్వహణలో ముఖ్యంగా మహిళలకు స్వరాజ్యం జీవితం ఆదర్శనీయమని తెలిపారు. పి నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు బండ శ్రీశైలం, పాలడుగు నాగార్జున, ప్రభావతి, సయ్యద్ హాశం, మహమ్మద్ సలీం, మల్లం మహేష్, దండం పల్లి సత్తయ్య, కొండ అనురాధ, తుమ్మల పద్మ, కొండ వెంకన్న, మారగొని నగేశ్, కోట్ల అశోక్ రెడ్డి, బి. పరిపూర్ణ చారి, ఆకారపు నరేష్, భూతం అరుణ, నర్సింహా, సలీవోజు సైదాచారి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఉద్యమానికి మల్లు స్వరాజ్యం దిక్సూచి

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి

వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం మహిళా ఉద్యమానికి దిక్సూచి స్ఫూర్తిదాయకమని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. బుధవారఎం దొడ్డి కొమురయ్య భావనంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, కేంద్ర కమిటీ సభ్యురాలు, తుంగతుర్తి మాజీ శాసన సభ్యురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ తరానికి ఆమెఒక స్ఫూర్తి అని ఆమె పోరాటం అందరికీ ఆదర్శమన్నారు. తుపాకీ పట్టి నిజాం గడగడ లాడించిన వీరవనిత మల్లు స్వరాజ్యం అన్నారు. ఆడవాళ్లు అబలలు కాదు సబలు అని నిరూపించిన యోధురాలు మల్లు స్వరాజ్యం అన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాట వారసత్వమైన లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన అవసరముందన్నారు. దేశంలో బిజెపి మతసామరస్యాన్ని చెడగొట్టి మతోన్మాదాన్ని పెంచి పోషించాలన్న కుట్రలను అడ్డుకోవడానికి లౌకికవాద శక్తులు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. నమ్మిన ఆశయం కోసం కొట్లాడిన వీరవనిత స్వరాజమని ఆమె ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై ఐద్వా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలను నిర్వహిస్తుందని ఆ పోరాటాలు ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్రము కమిటీ సభ్యురాలు కొండా అనురాధ జిల్లా ఆఫీస్ బేరర్స్ భూతం అరుణ కుమారి తుమ్మల పద్మ , మేకల వరుణ, జిల్లా కమిటీ సభ్యురాలు కనుకుంట్ల ఉమారాణి , నాగలక్ష్మి, స్వర్ణ మమతా, వెనటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం ఆశయాలను కొనసాగిస్తాం

తుమ్మల పద్మ ఐద్వాజిల్లా ఉపాధ్యక్షురాలు

మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో వర్ధంతి తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి మల్లు స్వరాజ్యం జీవితం నేటి తరానికి ఎంతో ఆదర్శమని వారి ఆశయాలు కొనసాగిస్తామని ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ అన్నారు. బుధవారం ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యానగర్ పార్కులో నిర్వయించుకోవడం జరిగింది ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ ఆనాడు దున్నేవాడికే భూమి కావాలని పెట్టి చాకిరి విముక్తి కావాలని మహిళలపై జరుగుతున్న ఆకృత్యాల వ్యతిరేకంగా నిలబడి తుపాకీ బట్టి పోరాడిన మల్లు స్వరాజ్యం జీవితం నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని అన్నారు. భూమి భుక్తి విముక్తి పోరాటాలు ద్వారానే నిజాం నిరంకుశ జాగీర్ దేశముకుల పాలన అంతమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యానగరం కాలనీ ప్రధాన కార్యదర్శి పంతులు శ్రీనివాస్ ఐద్వా నాయకులు బి ఇందిరా, పి పద్మావతి, గోవిందమ్మ, ఎం ప్రశాంతి,యాదమ్మ, నవీన, రజిత, రేణుక, పద్మ, రజిని, తులసి, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



కరువు మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం



ఆ తండా గిరిజనులకు ఎర్రజెండాను,ఆ పార్టీ నాయకులను చూడగానే ప్రాణంలే చచ్చినంత పనైంది.తమ పక్షాన పోరాడేందుకు వచ్చారనే ధైర్యంతో వారి పార్టీలను పక్కకు పెట్టి ఎర్రజెండా వంచన చేరారు. పదవులు ఉన్నా లేకున్నా తమ కోసం పోరాడేది మీరేనంటూ పోరుబాటలో మమేకమై అడుగులో అడుగు వేశారు.బుధవారం మండలంలోని చిల్లాపురం,డాకుతండా,కోష్టాతండాల్లో నిర్వహించిన సీపీఐ(ఎం) పోరుబాటకు విశేష స్పందన లభించింది.మండలంలో నెలకొన్న మూడేండ్ల వర్షాభావ పరిస్థితులతో భూగర్భజలాలు అడుగంటిపోయి రైతులు సాగుచేసిన వరి పంట పొలాలు ఎండిపోతున్నందున ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శ్రీనివాసచారి డిమాండ్ చేశారు.బుధవారం మండలంలోని చిల్లాపురం,డాకుతండా,కోష్టాతండాల్లో ఆ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన పోరుబాట కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎండిపోయిన వరి చేలను సీపీఐ (ఎం) నాయకుల బృందం పరిశీలించింది.రోజు రోజుకు అడుగంటుతున్న భూగర్భజలాల వల్ల రైతుల సాగుచేసిన వరి చేలు ఎండిపోవడంతో రైతులు ఆర్థిక నష్టాలకు గురవుతున్నారన్నారు.ఎండిపోయిన పంట చేలను సర్వే చేసి ఎకరాకు రూ.25 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలన్నారు.ఽతాగునీరు ఇబ్బందిని తొలగించే గిరిజన ప్రజల దాహార్తిని తీర్చాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చింతకాయల నర్సింహ, మెరుగు యాదయ్య,దుబ్బాక లక్ష్మీనారాయణ, మేకలసత్తయ్య, చింతకాయల సత్తయ్య,చింతకాయల లింగస్వామి,రైతులు మెగావత్ రాము, మెగావత్‌మోతిలాల్,మెగావత్ కిషన్, మెగావత్ లక్ష్మణ్,కరెంటోతురాంజీ, మెగావత లక్ష్మణ్, భూక్యా రాములు, జైసింగ్, రవీందర్,గోవర్ధన్,దశరథ,కొర్రా దాసు, తదితరులు పాల్గొన్నారు.

పిలాయిపల్లి కాలువ ద్వారా చెరువులను నింపండి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

పిల్లాయిపల్లి కాలువ నుంచి పిల్ల కాలువల ద్వారా చౌటుప్పల్ మండలంలోని పెద్దకొండూరు చెరువులోకి నీళ్ల నింపాలని చిన్న నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె. మనోహర్‌ను బుధవారం రైతు సంఘం చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా చౌటుప్పల్ మండలానికి సాగు,తాగునీరు అందిస్తామని చెప్పి నిర్లక్ష్యం వహించారని విమర్శించారు.తాగు సాగునీరు కోసం అల్లాడుతున్న చౌటుప్పల్ మండలానికి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమాల ఫలితంగా మూసి నుండి పిల్లాయిపల్లి కాలువ వచ్చిందని తెలిపారు.పిలాయిపల్లి కాలువ వెడల్పు పెంచి పిల్ల కాలువల ద్వారా చిన్న కొండూరు మందొల్లగూడెం నేలపట్ల కుంట్లగూడెం జై కేసారం లింగోటం అంకిరెడ్డిగూడెం, పంతంగి, రెడ్డిబావి,ఆరెగూడెం, కాట్రేవు గ్రామాలలో చెరువులు నింపి వేల ఎకరాలు సాగులోకి తీసుకురావచ్చన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తక్షణమే మాట్లాడి రైతుల పంటలను ఎండిపోకుండా కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు చీర్క సంజీవరెడ్డి రైతు సంఘం నాయకులు అలివేలు దోనూరి నర్సిరెడ్డి రాగిరి కిష్టయ్య ఎండి పాష డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధు కృష్ణ ఆదిమూలం నందీశ్వర్ బత్తులదాసు, పొట్టశ్రీనివాస్, బోయ యాదయ్య ,మందోల్లగూడెం గ్రామ శాఖ కార్యదర్శి కొండే శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



సమస్యలపై సీపీఐ(ఎం) సర్వే

నవతెలంగాణ-నిడమనూరు

నిడమానూరు మండలంలోని వేంపాడు గ్రామంలో బుధవారం సీపీఐ(ఎం) ప్రజాపోరులో భాగంగా సిపిఎం బృందం ప్రజా సమస్యల అధ్యయనం కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను మండల కార్యదర్శి కందుకూరు కోటేష్ మాట్లాడుతూ వేంపాడ్ గ్రామం నుండి గగనపల్లి వారి గూడెం మధ్య బంధం పై కల్వర్ట్ నిర్మాణం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు రెండు గ్రామాల మధ్య రాకపోకలు బంద్ అవుతున్నాయని , పంట పొలాలు నీట మునిగి కొట్టుకుపోతున్నాయని తెలిపారు. వెంటనే కల్వర్టు నిర్మించి ప్రజలను, రైతులను ఆదుకోవాలని కోరారు. గ్రామంలో 33 సర్వే నెంబర్ లో గతంలో పేదల కోసం ఇండ్ల స్థలాలకు కొనుగోలు చేసినా భూమిని నేటికి పంపిణీ చేయలేదని, ఇల్లు, ఇంటి స్థలాల కోసం పేదలకు, గతంలో పట్టాలి ఇచ్చి లబ్ధిదారులకు వెంటనే ఆ భూమిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మలకంటి చంద్రశేఖర్, కుంచెం శేఖర్, వెంపటి మహేష్, నడ్డి నాగరాజు, కూడలి నాగరాజు, యాదయ్య ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడితే కఠిన చర్యలు

నవతెలంగాణ-కట్టంగూర్

తప్పుడు ధ్రువపత్రాలు, నకిలీ సర్టిఫికెట్లతో అక్రమ రిజిస్ట్రేషన్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని నల్లగొండ ఆర్డీఓ యారాల అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని చెరువు అన్నారం రెవిన్యూ పరిధిలోని 6 ఎకరాల18 గుంటల భూమి అక్రమ రిజిస్ట్రేషన్ పై బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండలంలోని తేలువారిగూడెం గ్రామానికి చెందిన వంగూరు చంద్రయ్య కు చెరువు అన్నారం రెవిన్యూ పరిధిలోని 155, 157,161,162 సర్వే నెంబర్లలో ఆరు ఎకరాల 18 గంటల భూమి ఉండగా చంద్రయ్య 2016లో మృతిచెందగా ఆయన వారసులము మేమే నంటూ తప్పుడు ధ్రువపత్రాలను సమర్పించి అదే గ్రామానికి చెందిన వంగూరు సైదులు, వంగూరి సైదులు ఇద్దరు వ్యక్తులు 30.09.2022 అక్రమ రిజిస్ట్రేషన్ కు పాల్పడ్డారని ఒప్పుకున్నారని ఇదే విషయాన్ని కలెక్టర్ కి నివేదించి రిజిస్ట్రేషన్ను రద్దు చేస్తామని ఆర్డీఓ తెలిపారు. ఆయన వెంట తహసిల్దార్ గూగులోతు ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ సుకన్య బాధితుడు వంగూరు రామ్మూర్తి, రవి ఉన్నారు



మోత్కూరు తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



నిరుపేదల భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేసిన మోత్కూర్ తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ 15 మంది భూ బాధితులు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా భూబాధితులు మాట్లాడుతూ 15 మంది కలిసి 38 గుంటల భూమిని కొన్నేండ్ల కింద కొనుగోలు చేశామన్నారు.కాగా మేము భూమి కొనుగోలు చేసిన సమీప బంధువుకు ఒకే సర్వే నెంబర్ ఉండడంతో మోత్కుర్ తహసీల్దార్ ఆయన వైపు మొగ్గు చూపి ఈ నెల 31వ తేదీన రిటైర్డ్‌మెంట్ కానున్న నేపథ్యంలో బదీలి చేస్తానని చెప్పినట్లు తెలిపారు. మేము వినతిపత్రం అందజేసినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఈమేరకు కలెక్టర్ స్పందిస్తూ ఎలాంటి ఆన్‌లై న్ ప్రక్రియ చేపట్టవద్దని తహసీల్దార్‌ను ఆదేశించారు. అంతకు ముందు కలెక్టరేట్ ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు.వినతిపత్రం అందజేసిన వారిలో సుధగాని ముత్యాలు, అవిశెట్టి బాలరాములు, లొడంగి లక్ష్మి, పెండంభారతమ్మ, జోగు రామచంద్రయ్య, దునక ప్రభాకర్, హాజారిచంద్రరావు, ముక్కలమల అంజమ్మ, కాపుగంటి ధనలక్ష్మి, కొండయ్య, అవిలిమల్లు ఉన్నారు.

తెలంగాణ రైతుసంఘం మండల 2వ మహాసభలు

నవతెలంగాణ-వలిగొండరూరల్



తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ మండల 2 వ మహాసభ వేములకొండ గ్రామంలో అంబటి అంజయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల అంజయ్య మాట్లాడారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు కావాల్సిన నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేసి టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని కోరారు. వ్యవసాయానికి సాగునీరు అందించాలని, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వామినాథన్ కమిషన్ తక్షణమే అమలు చేయాలన్నారు. అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించాలని కోరారు. వేములకొండ పెద్ద చెరువు కాల్వను వెడల్పు చేసి సీసీ వేయాలి. తూములకు షెటర్లు ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం నూతన మండల రైతు సంఘం సమితి అధ్యక్షులుగా అంబటి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా నరిగ యాదయ్య 13 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండలం కార్యదర్శి పోలేపాక యాదయ్య, డీహెచ్‌పీఎస్ జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, రైతు సంఘం నాయకులు ఆకుల శ్రీను, పగిడి వెంకటయ్య,భీమగాని శ్రీను, కావటి సుదర్శన్, యాస జనార్దన్‌రెడ్డి, ఏనుగుల రాములు, రాసాల మల్లయ్య ఏలం నరసింహ, నాగుల మల్లయ్య బుంగ చక్రం తదితరులు పాల్గొన్నారు.

సాగర్ ప్రధాన డ్యామ్ వద్ద అగ్ని ప్రమాదం

- **తప్పిన పెను ప్రమాదం, రూ.లక్షల్లో నష్టం..**

నవతెలంగాణ-నాగర్జునసాగర్



నాగార్జునసాగర్ ప్రధాన న్యాయం వద్ద బుధవారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం ఎడమ వైపు ముఖద్వారం నుండి కిలోమీటర్ మేర మంటలు చేరలేగి చెట్టు గడ్డి దానితోపాటు విద్యుత్ సరఫరా అయ్యే కరెంటు వైర్లు, సీసీ కెమెరాలు సంబంధించిన వైర్లు పూర్తిగా ఆహుతి అయిపోయాయి. నాలుగున్నర ప్రాంతంలో మెయిన్ డాం దిగువ భాగాన ఉన్న వ్యూ పాయింట్ వద్ద మంటలు చెలరేగుతున్న దృశ్యాన్ని పసిగట్టిన సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. దాంతోపాటు ఎండ తీవ్రతకు ఎండి పై ఉన్నటువంటి చిన్న చిన్న చెట్లు గడ్డి పూర్తిగా తగలబడింది. పెద్ద ఎత్తున మంటలు ఇవ్వడంతో ప్రధాన డ్యామ్ వద్ద ఏం జరుగుతుందో అని స్థానికులు బయలు గురయ్యారు. ఈ ప్రమాదం కారణంగా ప్రధాన డ్యాం పై కిలోమీటర్ మేర పొగతో నిండిపోయింది. ఫైర్ ఇంజన్లకు సమాచారం ఇచ్చి ఫైర్ ఇంజన్లు , నందికొండ మున్సిపాలికి సంబంధించిన నీటి ట్యాంకులతో సిబ్బంది మంటలు నార్పే ప్రయత్నం చేశారు. బుధవారం రాత్రి వరకు కూడా కొద్ది మేరకు మంటలు అదుపులోకి వచ్చిన పూర్తి స్థాయిలో ఆపేందుకు సిబ్బంది పైత్యం చేస్తున్నారు. డ్యాం ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సంఘటన తినటానికి కారణాలు జరిగిన నష్టం పై ఆరా తీస్తున్నారు. డ్యాం పై పని చేసే సిబ్బంది అప్రమత్తంగా ఉన్న కారణంగా అగ్ని ప్రమాదం జరిగిన దానికి సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ ఉన్న కారణంగా మంటలు అక్కడ వరకు వెళ్లకుండా ఆపగలిగారు. అగ్ని ప్రమాదం జరిగి నప్పుడు ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్న భారీ మూల్యం చెల్లించు కోవాల్సి వచ్చేది.

వేతనాలు పెంచాలని సమ్మె నోటీసు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా రైస్ మిల్లు కార్మికులు మరియు డ్రైవర్ల వేతనాలు పెంచాలని యాజమాన్యానికి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టిఎన్టియుసి రాష్ట్ర కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ డ్రైవర్ల వేతనాలు పెంచాలని గతంలో రెండు మూడు సార్లు యజమాన్యంతో చర్చలు జరిపినప్పటికీ ఫలితం లేకపోవడంతో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. 2000 పెంచుతామని యజమాన్యం తెలియజేయగా 3500 పెంచాలని తాము కోరుతున్నట్లు తెలిపారు. మార్చి నెల 31వ తేదీ వరకు సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జాయింట్ చర్చలలో లేబర్ కమిషనర్ కూడా పాల్గొని సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలిశెట్టి నరసింహారావు, గజ్జి ప్రభాకర్ ,గెల్లి విద్యాసాగర్ చల్ల వంశీ రైస్ మిల్లు డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన వెంకన్న యాదవ్, కంకణాల రామయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-వలిగొండ



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆస్పత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం వలిగొండ మండలంలో గల ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునేలా అంకితభావంతో పని చేయాలన్నారు. అటెండెన్స్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఓపీ రిజిస్టర్‌ను పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.సీనియర్ అసిస్టెంట్ మానస విధులకు హాజరు కాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆమెకు షోకాజ్ నోటీస్ జారీ చేశారు.ఫార్మాసిస్ట్ జగదీశ్ విధులకు హాజరుకాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతనికి కూడా షాకాజ్‌నోటీస్ జారీ చేశారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్‌కు పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మార్చి నెలలో 18 ఈడీడీలు ఉండగా ఒక్క డెలివరీలు మాత్రమే చేశారని, ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్లకు సూచించారు.సాధ్యమైనంతవరకు సాధారణ ప్రసవాలు జరిగేలా కృషి చేయాలని వైద్యులకు సూచించారు.అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

10వ తరగతి పరీక్షలకు అంతా సిద్ధం

- **అదనపు కలెక్టర్ పి రాంబాబు**

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో చీఫ్ సూపరెంటెంట్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పరీక్ష జరుగు రోజున ఉదయం 8 గంటలకల్లా పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభమవుతాయని అయితే ఐదు నిమిషాల వరకు ఆలస్యమైనా అంటే 9:35 వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తారని తెలిపారు .పరీక్షా కేంద్రం ఎక్కడ ఉందో ముందు రోజే చూసుకోవాలని దానివల్ల సమయం ఆదావుతుందని కలెక్టర్ తెలిపారు. ఓఎంఆర్ పత్రాన్ని విద్యార్థులు పరిశీలించాలని, ఏదైనా సందేహాలు ఉంటే ఇన్విజిలేటర్కు తెలియజేయాలని తెలిపారు. ఓఎంఆర్ పత్రంపై ఆన్సర్ బుక్లెట్ సీరియల్ నెంబర్ తప్పనిసరిగా రాయాలన్నారు. మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, ఎవ్వరూ వెంట తీసుకురావద్దని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్, ఓపెన్ స్కూల్ సొసైటీ తరహాలో 24 పేజీల ఆన్సర్ బుక్ లెట్ ఇస్తారని తెలిపారు. అదనపు షీట్లు ఇవ్వడం ఉండదన్నారు. సైన్స్ ఈసారి రెండు వేరువేరు రోజుల్లో (భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం) నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు గమనించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, ఎండలు అధికంగా ఉండటం వల్ల చల్లని త్రాగునీరు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాలలో అన్ని మౌలిక వసతులను ముందుగానే పరిశీలించుకోవాలని తెలిపారు. ఆర్టీసీ వారు బస్సులను పరీక్షా సమయానికి అనుగుణంగా అన్ని రూట్లలో నడపాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అహ్లాద వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది పరీక్షా కేంద్రాలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని ఆదేశించారు. జిల్లాలో 10వ తరగతి పరీక్షకు 67 కేంద్రాలను సిద్ధం చేయడం జరిగిందని, మొత్తం విద్యార్థులు 11,912 పరీక్షలు రాస్తారని, ఫ్లయింగ్ స్క్వాడ్ నాలుగు బృందాలు, 67 సిట్టింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిఇఓ అశోక్ కుమార్, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, డిపిఓ యాదయ్య ,చీఫ్ సూపరింటెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుట నాయీ బ్రాహ్మణుల ధర్నా

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఎదుట బుధవారం నాయి బ్రాహ్మణులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ బార్బర్ హౌస్ సెలూన్ షాప్‌కు అండగా హుజూర్నగర్ ఎస్సై ఉన్నారని వారు ఆరోపించారు ఈ విధానం సరి కాదన్నారు.సమస్యను పరిష్కరించాలని గతంలో స్థానిక కాంగ్రెస్ నాయకులను కోరగా హామీ ఇచ్చి ఇప్పుడు మాత్రం తమకేమీ తెలియదని మీ ఇష్టం ఉన్నచోట చెప్పుకోమని నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ఆరోపించారు. బార్బర్ సెలూన్ హౌస్ ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా సంవత్సరాల తరబడి వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న నయాబ్రాహ్మణులు బజారున పడతారన్నారు. సెలూన్ హౌస్ ,లో స్థానికంగా పనిచేసే నయా బ్రాహ్మణులను మాత్రమే తీసుకోవాలని ఇతర రాష్ట్రాల నుండి వర్కర్లను తెప్పించవద్దని వారన్నారు.

పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గత ఐదేళ్లలో తాము పాఠశాలలో గడిపిన క్షణాలను, నేర్చుకున్న విషయాలను సందర్భంగా జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ఈనెల 21 నుండి జరిగే పది పరీక్షలు ఎలా రాయాలో విద్యార్థులకు సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులు వివరించారు అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోదాటి రాములు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్స్ అఫీషియో మెంబర్లుగా మధు, వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కోర్టులోని డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఎక్స్ అఫీషియో మెంబర్లుగా సూర్యాపేట బార్ అసోసియేషన్‌కు చెందిన న్యాయవాదులు గుంటూరు మధు, అల్లంనేని వెంకటేశ్వరరావు, సోషల్ వర్కర్ నల్లపాటి మమతలు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ సెక్రటరీ లీగల్ అఫైర్స్ లెజిస్లేటివ్ అఫైర్స్ అండ్ జస్టిస్ నుంచి ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆదేశానుసారం స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నామినేటెడ్ ఎక్స్ అఫీషియో మెంబర్స్‌గా వీరిని నియమించారు. వీరు రెండు సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఎం శ్యాంశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పి శ్రీవాణి ఆదేశానుసారం తాము డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలన్నింటిని విజయవంతం చేస్తామని పేర్కొన్నారు. బుధవారం జిల్లా కోర్టులోని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ ఎం శ్యాంశ్రీ, సీనియర్ సివిల్ జడ్జ్ ఫర్హీం కౌసర్ లను నియామకమైన న్యాయవాదులు మర్యాదపూర్వకంగా వారి ఛాంబర్స్ లో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నూకల సుదర్శన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ డపుకు మల్లయ్య, జాయింట్ సెక్రెటరీ వాణీ పెండెం, సీనియర్ న్యాయవాదులు ఎస్ రామరాజు ,ఏ. శంకరయ్య పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం చారిత్రాత్మకం

నవతెలంగాణ-తిరుమలగిరి

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందడం ఇది చరిత్రలో నిలిచి పోయే ఘట్టం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు తెలిపారు. తిరుమలగిరి పట్టణంలో బుధవారం బీసీ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుపరుస్తామని చెప్పడంతో కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకొచ్చినట్టు తెలిపారు. వారు ఇచ్చినటువంటి హామీ ప్రకారం విద్యా ఉద్యోగ రంగంలో ఉన్నటువంటి 29 శాతం రిజర్వేషన్లను 42 శాతంతో పాటు, రాజకీయ రంగంలో కూడా 42శాతం అమలుపరుస్తామని చెప్పి అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లులు ప్రవేశపెట్టి అది ఆమోదం పొందే విధంగా అన్ని రాజకీయ పార్టీలు కూడా మద్దతు తెలపడం సంతోషకరమని అన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులు లివంగరి బ్రహ్మం, చింతకింది మురళి, చింతకింది సోమనారాయణ, గూడూరు వెంకన్న, దుస్సా రామ్మూర్తి, పులిమామిడి బిక్షం, శీలం ఉపేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకు కృషి: ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సీపీఎస్ రద్దుకు కృషి చేస్తానని ఖమ్మం నల్లగొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో మీడియాతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సీపీఎస్ రద్దు చేసినట్లు గుర్తు చేశారు. పిఆర్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ..పిఆర్టియు ఎల్లవేళలా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, మాజీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొలికొండ కోటయ్య పప్పుల వీరబాబు, రాష్ట్ర నాయకులు కందుకూరి శివశంకర్, గుగులోతు తావూరియా, కట్కూరు మధుసూదన్ రెడ్డి, గోదేసు దయాకర్, మేకల రాజశేఖర్, అల్లాడి సత్యనారాయణ, వల్లెం శంకర్ ప్రసాద్, షేక్ బషీర్, తంగళ్ళ వాసుదేవ రెడ్డి, అశోక్ రెడ్డి, గంజి శంకర్, నల్ల శ్రీనివాస్, చల్ల ప్రభాకర్ రెడ్డి, గుణగంటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, లింగారావు, కిరణ్, సుధాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి ఎరకేశ్వర, మహదేవ నామేశ్వరస్వామి దేవాలయాల్లో ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు తంగేళ్ల జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డిని సన్మానించారు.

ఎరువుల ధరలు తాగించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పెద్దవూర

రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ఎరువుల ధరలు తగ్గించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుబ్బారామచంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ చేసి చిన్న గూడెం గ్రామం లో ఎస్సి, బీసీ కాలనీలను సైరిశీలించి మాట్లాడారు. సంగారెడ్డిలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ నెల 25న జరిగే బహిరంగ సభకు వేలాదిగా జనం తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆరులైన పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు కాస్తాలో ఉన్న రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలనికోరారు. చిన్నగూడెం బ్రిడ్జి నుండి నరసింహ స్వామి గుడి వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు కోరారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటియూ నాయకులు ఎస్ కే భాషర్, సీపీఐ(ఎం) మండల నాయకులు దోరపల్లి మల్లయ్య, శాఖ కార్యదర్శి చెన్ను లచ్చిరెడ్డి, లింగన్న, చిలుకల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం సుబ్బారెడ్డి గూడెం గ్రామపంచాయతీ లో నూనె ప్రేమలత కు రూ.33,000, బి చిన్న రాములు రూ.25,000లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మంద శేఖర్, గురువారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, మంద సైదులు, మంద లలిత, పోలే రవి, మంద మట్టయ్య, మట్టయ్య, మచ్చ నాగరాజు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు,బలహీన వర్గాల రాజకీయ, ఉద్యోగాల అభ్యున్నతి కోసం నిష్పక్షపాతంగా కృషి చేస్తుందని ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరబోయిన ఎల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం అసెంబ్లీలో ఎస్సీ ఉప కులాల వర్గీకరణ,బీసీ లకు చట్టసభల్లో 42శాతం రిజర్వేషన్ బిల్లులు ఆమోదం పొందిన సందర్భంగా దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ ఆదేశాలనుసారం బుదవారం మండలంలోని అంగడి పేట స్టేజి వద్ద ఆయన అధ్వర్యంలో బీసీ,ఎస్సీ సంఘాల, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకంచేసి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపి, పండ్లు,స్వీట్లు పంచుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోడ్య నాయక్,ఎంఆర్పీఎస్ నాయకులు పోతెం సహదేవుడు,మద్దిమడుగు రామస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,వి.చంద్రా రెడ్డి,బాలు కృష్ణ, రమేష్ నాయక్, పేర్ల లక్ష్మయ్య, గోవర్ధన్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

యువత రాజీవ్ యువ వికాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చండూరు

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని చండూరు కాంగ్రెస్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈ పథకం ప్రారంభించారని, రాష్ట్రంలో 5 లక్షల మందికి రూ.6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారని అన్నారు. ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక పక్క ఉద్యోగాలు కల్పిస్తున్న, కొంత యువత మాత్రం వారి కుటుంబ పరిస్థితులు బాలేకపోవడంతో చదువుకున్నప్పటికీ నిరుద్యోగులుగా మిగిలిపోయారు. వారి కోసమే రాజీవ్ యువ వికాసం పేరుతో రూ.6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలోని ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి తెలంగాణ రాష్ట్ర యువత తరఫున అనంత చంద్రశేఖర్ గౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

ప్రపంచ మానవాళికి స్ఫూర్తి సునీత విలియమ్స్

నవతెలంగాణ-మర్రిగూడ

ప్రపంచ మానవాళికి స్ఫూర్తి సునీత విలియమ్స్ అని దామెర భీమనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అన్నారు.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుని తొమ్మిది నెలల తర్వాత సురక్షితంగా భూమి పైకి చేరుకున్న సందర్భంగా భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్,అమెరికా వ్యోమగామి బుచ్ విల్ మోర్ల కు బుధవారం పాఠశాల విరామ సమయంలో వారి పోస్టర్లను ప్రదర్శిస్తూ అభినందనలు తెలియజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థులు బాల్య దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కఠోర సాధన చేసి లక్ష్యాన్ని చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అంతరిక్షంలో ఉండే వాతావరణ పరిస్థితులపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.

మర్రిగూడ : ప్రపంచ మానవాళికి స్ఫూర్తి సునీత విలియమ్స్ అని దామెర భీమనపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అన్నారు.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుని తొమ్మిది నెలల తర్వాత సురక్షితంగా భూమి పైకి చేరుకున్న సందర్భంగా భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీత విలియమ్స్,అమెరికా వ్యోమగామి బుచ్ విల్ మోర్ల కు బుధవారం పాఠశాల విరామ సమయంలో వారి పోస్టర్లను ప్రదర్శిస్తూ అభినందనలు తెలియజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.విద్యార్థులు బాల్య దశలోనే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని దానికోసం కఠోర సాధన చేసి లక్ష్యాన్ని చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గ్రామానికి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అంతరిక్షంలో ఉండే వాతావరణ పరిస్థితులపై ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత,మీనా కుమారి,అమీనా,విద్యార్థులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

నవతెలంగాణ-నకిరేకల్

అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పై బుధవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్నిమాపక సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రమాదాలు సంభవించినప్పుడు మంటలను ఏ విధంగా ఆర్పాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శోభారాణి, వైద్యులు ఇందిరా, స్వాతి, వెంకటరమణ, రాజకుమార్, నర్సింగ్ సూపర్డెంట్ జి. ఉమా, నర్సింగ్ ఆఫీసర్స్ కాంపాటి శ్యామ్, ఏవో శ్రీధర్ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని సుబ్బారెడ్డి గూడెం గ్రామపంచాయతీ లో నూనె ప్రేమలత కు రూ ,,33 వేలు బి చిన్న రాములు రూ,, 25 వేలు లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండ్రెడ్డి బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందేలా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగాల కృష్ణారెడ్డి, తిప్పన రవీందర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి మంద శేఖర్, గురువారెడ్డి, గజ్జల నర్సిరెడ్డి, మంద సైదులు, మంద లలిత, పోలే రవి, మంద మట్టయ్య, మట్టయ్య, మచ్చ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ పై ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటాం..!

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు తాళ్లపల్లి రవి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో ఆయన అధ్యక్షతన జరిగిన మాలల ఆత్మగౌరవ సభలో రేవంత్ రెడ్డి సర్కార్ పై విరుచుకుపడ్డారు.అశాస్త్రీయంగా చేసిన వర్గీకరణ బిల్లును అడ్డుకుంటామన్నారు.రాష్ట్రంలో మాలలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా వెనుకబడి ఉన్నారన్నారు.రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆంధ్ర వెళ్ళిపోయిన మాలలను కూడా తెలంగాణలో చూపించే విధంగా 2011 జనాభా లెక్కలను ప్రాతి ప్రతికగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. వర్గీకరణ పై సుప్రీంకోర్టు కేవలం సూచన మాత్రమే చేసిందని,రాష్ట్ర ప్రభుత్వం బిల్లును ఆమోదించడం అన్యాయం అన్నారు. శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టేముందు ఎస్సీ జాతీయ కమిషన్, పార్లమెంటు ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎలా ఆమోదిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్క రాష్ట్రాన్ని చూసైనా రేవంత్ రెడ్డి సోయి తెచ్చుకోవాలన్నారు. మాలల ఆత్మగౌరవం దెబ్బతీసేలా వర్గీకరణ కు ఆమోదం తెలిపిన కాంగ్రెస్ పార్టీని రాబోయే రోజుల్లో బొంద పెడతామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పైన సుప్రీంకోర్టులో కేసు వేసి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు. దళితుల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ది పొందేందుకే అగ్రవర్ణ పార్టీలు వర్గీకరణకు మద్దతు తెలియజేశారన్నారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా బొప్పాని నగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సురేష్ మాలమానాడు సీనియర్ నాయకులు కోడి రెక్క శౌరి తాళ్లపల్లి నాగయ్య మరి జోజి పాల్గొన్నారు.

పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలనిసీపీఐ(ఎం) మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని 3,4 వార్డులలో ఇంటింటికి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతాలలో ఉపాధి హామీ పథకం లేకపోవడం వల్ల నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద పట్టణంలో భూమిలేని పేదలకు పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ వార్డులలో డ్రైనేజీ వ్యవస్థ దారుణంగా ఉందని, మురికి కాలువలతో పాటు సిసి రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు బహు రోజు ఇందిరా, సాకుంట నరసింహ, వంటపాక కృష్ణ, చెన్నబోయిన నాగమణి, ఏర్పుల రాజేశ్వర్, సొప్పరి మంగమ్మ, పన్నాల శశికళ పాల్గొన్నారు.

వల్లభాపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని వల్లభాపురం గ్రామంలో బుధవారం నకిరేకల్ విజయ కంటి దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంటకంపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాపోటీల్లో ప్రతిభ కనబర్చిన ఎస్‌పీఆర్ విద్యార్థులు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఇటీవల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మిషన్ పరివర్తనలో భాగంగా నార్కట్ పల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన కబడ్డీ పోటీలకు స్థానిక ఎస్‌పీఆర్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి మండల తృతీయ బహుమతి గెలుచుకున్నారు.వారిలో ఖలీల్ జిల్లా స్థాయికి ఎన్నికైనారని ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కొన్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. క్రీడల ద్వారా శారీరక, మానసిక ,దృఢత్వం క్రమశిక్షణ అలబడుతుందని తెలిపారు.ఎస్సై క్రాంతికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత, మత్తు పదార్థాలు, బెట్టింగ్ గేములు ఆడకూడదని దానివల్ల కుటుంబం సమాజం పాడవుతుందని తెలిపారు. విద్యార్థులకు క్రీడలలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ట్రాక్ సూట్ లు బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్లు విష్ణుమూర్తి, ఉపేందర్రెడ్డి, ఉమామహేశ్వర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నరేందర్ యాదవ్, కరాటే మాస్టర్ గణేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

బుగ్గయ్య మృతికి రవీందర్ నివాళి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని తాటికల్ రోడ్డు18వ వార్డులో నిరుపేద కుటుంబానికి చెందిన గండికోట బుగ్గయ్య అనారోగ్యంతో మృతి చందడంతో వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలవేసి దహన సంస్కారాలకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గాలపాటి రవీందర్ రెడ్డి, వరికుప్పల ముత్తయ్య, నరసయ్య,మల్లయ్య, ఆలకుంట్ల కృష్ణయ్య, ఆలకుంట్ల ఉపేందర్, ప్రవీణ్, గోగుల గురుస్వామి, ఇద్దయ్య, ధనుగుల దుర్గయ్య, గోగుల రాజు, గోగుల అశోక్, వెంకటేష్, పల్లపు ముత్యాలు, ఓర్సు బాబు, జానీ పాల్గొన్నారు.

బీసీల 42 శాతం రిజర్వేషన్లను చిత్తశుద్ధితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీల 42 శాతం రిజర్వేషన్లను చిత్తశుద్ధితో కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని బీసీ సంఘాల జేఏసీ నాయకులు కోల సైదులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకోసం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఆ ముసాయిదా బిల్లును పార్లమెంట్ చట్టసభల ఆమోదం కోసం పంపడం హర్షణీయమన్నారు బీసీలు రిజర్వేషన్ పార్లమెంటు ఉభయ సభల్లో కూడా ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని అలాగే న్యాయ పరిధిలో ఎటువంటి అవరోధాల చిక్కులు లేకుండా బీసీల పట్ల చిత్తశుద్ధితో ఆ బిల్లును ఆమోదం తెలిపి అమలు చేయాలని కోరారు. బీసీల పట్ల రాజకీయాల పేరిట రిజర్వేషన్లను తప్పుదోవ పట్టిస్తే భవిష్యత్తులో బీసీలు బహుజన రాజ్యాధికారి కోసం పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు,పెద్ది శ్రీను, దాసరాజు జయరాజు, సత్యనారాయణ, లింగంపల్లి చిరంజీవి, మహేష్ గౌడ్, గంధం సైదులు,ఈశ్వర చారి,చెమట ఎర్రయ్య,జానకి రాము,రామకృష్ణ రాజు,పోగుల సైదుల తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 20న జరిగే కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఏప్రిల్ 27న జరగనున్న బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవ ఉత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 20 న ఉదయం 10 గంటలకు సూర్యాపేట జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నకిరేకల్ బైపాస్ వద్ద స్వాగతం పలికే కార్యక్రమానికి బిఆర్ఎస్ నకిరేకల్ నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ కులగణన చేపట్టడంతో పాటు, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు ఆమోదం శాసనసభలో,మండలిలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి గూడూరు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కట్టెబోయిన రామలింగయ్య యాదవ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలోబొంగరాల వెంకయ్య,రిటైర్డ్ టీచర్ నూక పొంగసాగర్,కట్టెబోయిన వెంకటరమణ వెంకన్న యాదవ్,మూగల ముసలయ్య,నూక పొంగ మధు,నూక పొంగ సైదులు,రామగిరి బ్రహ్మం,అమరారపు రాంబాబు,ఆకారపు శ్రీధర్,గజ్జి గోపి, తదితరులు పాల్గొన్నారు.

బీసీ బిల్లు ఆమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

బీసీలకు విద్య. ఉద్యోగ. స్థానిక సంస్థలలో రాజకీయ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతూ ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా బీసీ బిల్లుకు ఆమోదం తెలపడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం బీసీ బాలుర వసతి గృహంలో మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం బీసీల ఐక్యత. పోరాట స్ఫూర్తికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క. సిపిఐ. బి ఆర్ఎస్. బిజెపి. ఎంఐఎం. బీసీ నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో శేఖర్. నాగరాజు. శంకర్. చందు పాల్గొన్నారు.

గ్రామ పోలీసు అధికారుల నియామకం

నవతెలంగాణ-కట్టంగూర్

ప్రజలతో పోలీసులను మమేకం చేయడంతో పాటు పకడ్బందీగా శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు గ్రామ పోలీసు అధికారులను నియమించినట్లు కట్టంగూరు సబ్ ఇన్స్పెక్టర్ మునుగోటి రవీందర్ బుధవారం తెలిపారు. గ్రామాల వారిగా పోలీసు అధికారుల వివరాలను వెల్లడించారు. కట్టంగూరు గ్రామ పోలీసు అధికారుల బండారు సతీష్, ఐటిపాములకు మునస సత్యనారాయణ, రామచంద్రాపురం కు ఆర్. నాగరాజు, భాస్కర్లబాయికి బి. నవీన్, చెరువు అన్నారానికి షేక్ రఫీ, బోల్లేపల్లికి బి. వెంకటేశ్వర్లు నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా కురుమర్తికి ఏ శంకర్, గార్లబాయిగూడానికి జునైదు అహ్మద్, మల్లారానికి కే. గౌతమి, కలిమేరకు జి. అనూష, మునుకుంట్లకు వై. రామలింగయ్య, పరడకు కె. వెంకన్న, ఈదులూరు దుర్గా ప్రసాద్, పందెనపల్లికి కే. మల్లేష్, నారగూడెం, నల్లకుంట బోళ్లకు బి.సత్యనారాయణ,, ముత్యాలమ్మ గూడానికి ఏఎస్ఐ అఫ్జల్ అలీ, పిట్టంపల్లికి బి. నవీన్, పామన గుండ్లకు జి శంకర్, దుగునెల్లికి ఉమా, ఎరసానిగూడెంకు ఏ. శంకర్, ఇస్మాయిల్ పల్లికి జి. శంకర్ లను గ్రామ పోలీసు అధికారులుగా నియమించినట్లు చెప్పారు. గ్రామ పోలీసు అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లను అన్ని గ్రామాల్లోని ప్రధాన కూడళ్ళు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మండల ప్రజలు గ్రామ పోలీసు అధికారులకు సహకరించాలని కోరారు.

యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

విద్యార్థులు, యువత నిషేధిత గంజాయి, డ్రగ్స్ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి అన్నారు. బుధవారం ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో సే నోటు డ్రగ్స్ నినాదంతో చేపడుతున్నటువంటి క్యాంపెయిన్ కార్యక్రమం ఉత్సవాల వాల్పోస్టర్ను వారు ఆవిష్కరించి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని అనేక సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని అన్నారు. ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జల్లెల ఇది రాములు, బూడిగా వెంకటేష్, పొట్ల రాకేష్, దున్న రవి, ఆర్ రాజేష్, ఉప్పల గణేష్, లతా నియర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌కు సన్మానం

నవతెలంగాణ-నకిరేకల్

ఎమ్మెల్యేల కోటాల ఎమ్మెల్సీగా ఎన్నికైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ పూలమాలవేసి, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి, ముత్తయ్య, కృష్ణ, ఎండి యూసుఫ్, చనగోని నాగరాజు, హరీష్,వంటెపాక నక్షత్, పందిరి సతీష్, చనగోని రాజశేఖర్, వెంకన్న, రవి, గణేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-నకిరేకల్

కట్టంగూర్ మండలం బొల్లేపల్లి గ్రామానికి చెందిన పుట్ట నరసింహ, లక్ష్మి దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. కాగా జెనెటిక్ ప్రాబ్లం వల్ల వారు నడవలేరు, కనీసం నిలబడలేరు. శారీరక ఎదుగుదల ఆగిపోవడం, ఎముకల బలహీనత వల్ల ప్రతి నెల హాస్పిటల్ వెళ్ళాల్సి వస్తుంది. కుటుంబ గడవటం, మెడిసిన్స్ కి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు వారి ఇంటికి వెళ్లి రూ. 15,500 ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేష్, కర్నాటి నరేష్, బండారి నరసింహ, శేషగిరి, గుండు విక్రమ్, పామనగుండ్ల ఉపేందర్, అబ్బగోని సాయికుమార్, నిమ్మనగోటి రాజు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్ఎస్‌లో వివిధ పోటీ పరీక్షల నిర్వహణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ తరపున 13 ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ కంపిటెన్సీస్ టెస్ట్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్స్ ఐ ఎల్ ఎమ్ ఎగ్జిబిషన్ ,డిస్క్రిప్షన్ కాంపిటెన్సీ కాంపిటీషన్ పోటీల్లో మొత్తం 78 మంది విద్యార్థులుపాల్గొనగా వివిధ పోటీల్లో 26 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు తెలిపారు. ఈ సందర్భంగా. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులతో,వారి వెంట వచ్చిన టీచర్స్ తో ఏర్పాటు చేసిన టాలెంట్ అప్రిషియేషన్ సెరెమోనీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నల్లగొండ జిల్లా విద్యాశాఖాధికారి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల విద్య విద్యార్థి జీవితానికి పునాది వంటిదని, చిన్న వయసు నుండే విద్యార్థులు అనేక టాలెంట్ పరీక్షల్లో పాల్గొనడం వల్ల వారి విద్యా సామర్థ్యాలు బాగా అభివృద్ధి చెందుతాయని చెప్పారు. ఈ సమావేశంలో చిన్నారుల ప్రసంగాలకు జిల్లా విద్యాశాఖాధికారి ముగ్ధులయ్యారు. తమకు ఈ టాలెంట్ పరీక్షల్లో పాల్గొనడం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు చెప్పారు. ఈ సమావేశంలో చెన్నయ్య గౌడ్,ఇంపాక్ట్ మోటివేషనల్ స్పీకర్, విద్యార్థుల భావి జీవితానికి ఉపయోగపడే మోటివేషన్ ను అందించారు ఈ సమావేశంలో మండల విద్యాధికారి కె.నర్సింహ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరం

నవతెలంగాణ-కట్టంగూరు

ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షణీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 5 వేల మంది చొప్పున రాష్ట్రంలో 5 లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు 6 వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఒక్కో లబ్దిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60-80 శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు. ఆసక్తి కలిగిన యువత ఆధార్ కార్డు, కాస్ట్ మరియు ఇన్కమ్ సర్టిఫికెట్ లు జత చేసి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు లిలితెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 రోజున మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.

బధిరుల విద్యార్థులకు అన్నదానం

నవతెలంగాణ కొండమల్లేపల్లి

పట్టణంలోని కేష్య తండా వద్ద ఉన్న తెలంగాణ సోలిడార్ బధిరుల పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఆర్వటిక్ యోగ వ్యవస్థాపకులు ఆధునిక ప్రాణిక్ హీలింగ్ వ్యవస్థాపకులు మాస్టర్ చోవా కొక్సోయి మహాసమాధి రోజు సందర్భంగా కొండమల్లేపల్లి మండల గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పండ్లు, అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా ప్రాణిక్ హీలింగ్ గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి పరివార్ కొండమల్లేపల్లి శక్తిపీఠం నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి, గోపాల చారి, ఏరుకొండ రాము, బచ్చు వెంకటేశ్వర్లు, ధనమ్మ, పాఠశాల నిర్వాహకులు దార్ల భాస్కర్, ఉపాధ్యాయులు సురేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లుల అమోదం చారిత్రాత్మక ఘట్టం

నవ తెలంగాణ-పెద్ద అడిశర్లపల్లి

బీసీలకు చట్టసభల్లో,విద్య, ఉద్యోగాల్లో 42‘శాతం రిజర్వేషన్, ఎస్సీ ఉప కులాల వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందడం చారిత్రక ఘట్టమని అఖిల భారత యాదవ మహాసభ నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ అన్నారు.బుదవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టి బిల్లులు ఆమోదించడం హర్షణీయమని,

ఎన్నో ఏళ్ళ ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం గొప్ప పరిణామం అన్నారు.బీసీ, ఎస్సీల కలల సాకారానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ లకు మంత్రుల బృందానికి,పాలక పక్షం ఎమ్మెల్యేల, ఎమ్మెల్సీలకు, రాజకీయాలకు అతీతంగా సంపూర్ణ మద్దతు ప్రకటించిన అన్ని విపక్ష పార్టీల ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు ఆ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పార్లమెంట్ లో బీసీలకు 42 శాతం బిల్లు ఆమోదం పొందడానికి రాష్ట్రం లోని అన్ని రాజకీయ పార్టీలకు చెందిన లోక్ సభ ఎంపీలు, రాజ్యసభ ఎంపీలు ప్రతి ఒక్కరు ఒకే మాటగా పోరాటం చేయాలని కోరారు.రాష్ట్ర బీజేపీ ఎంపీ లు ముఖ్య పాత్ర పోషించి ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

పల్లా మోహన్‌రెడ్డికి నివాళులర్పించిన బుసిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జునసాగర్నియోజకవర్గం, పెద్దవూర మండలం,పర్వేదుల గ్రామానికి చెందిన మాజీ తెలంగాణ రాష్ట్ర కేట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పల్లా మోహన్ రెడ్డి ఈ నెల 18న హైదరాబాద్‌లో అనారోగ్యంతో మరణించారు. బుధవారం పర్వేదుల గ్రామంలోని వారి నివాసంలో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించి మోహన్ రెడ్డి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమం లోతిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి,కొత్తపల్లి ప్యాక్స్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,యంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మాజీ యంపిటిసి పులిమాల కృష్ణారావు,పర్వేదుల మాజీ సర్పంచ్ దండా మధుకర్ రెడ్డి,మేరెడ్డి జైపాల్ రెడ్డి,ఆదిరెడ్డి,చిర్రా వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కోటిరెడ్డి, బానావత్ శ్రీను, వంగాల భాస్కర్ రెడ్డి,తేరా అఖిల్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మందకృష్ణ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.మంద కృష్ణ మాదిగ 30 సంవత్సరాలు పోరాటం, చిరకాల లక్ష్యం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ఏకగ్రీవముగా ఆమోదించిన సందర్భంగా ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని మంద కృష్ణ మాదిగ చిత్రం పట్టానికి పాలభిషేకం చేసి విజయోత్సవ సంబరాలు నిర్వహించడం నిర్వహించారు. దీనిలో భాగంగా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో హిల్ కాలని బజార్ నుండి బస్టాండ్ వరకు విజయెత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, రాజీవ్, రాహుల్ లక్ష్మయ్య, ప్రవీణ్, అజయ్, సీనియర్ నాయకులు రమణ, పెంచలరాజు మహారాజుల సేవా సంఘం సభ్యులు వీరబాబు, బద్రి, నకులరావు,పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికైన శంకర్ నాయక్‌అభినందనలు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బడుగు బలహీన వర్గాల నాయకుడు నల్గొండ జిల్లాకు చెందిన కే.శంకర్ నాయక్ ను అసెంబ్లీ లాబీల్లో కలిసి అభినందనలు తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ పగలు,రాత్రి అనే తేడా లేకుండా అధికారం ఉన్న లేకపోయినా బడుగు జనుల కోసమే పనిచేస్తున్న శంకర్ నాయక్ ఈ పదవి దక్కడం పట్ల బడుగు బలహీన వర్గాలందరూ హర్షిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మంత్రి పదవి శంకర్ నాయక్ గారికి దక్కాలని ఆకాంక్షించారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఉన్నారు.

వీడలేమంటూ.. వీడుకోలంటూ.... జప్తి వీరప్పగూడెంలో ఘనంగా వీడుకోలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

వీడలేమంటూ.... వీడుకోలంటూ విద్యార్థులు ఆడి పాడి ఘనంగా వీడ్కోలు సమావేశం జరుపుకున్నారు. మండలంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్ప గూడెం నందు 2024-25 విద్యాసంవత్సరం నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయులు పెద్దిరెడ్డి శిరీష అధ్యక్షతన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగాశిరీష మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు నారబత్తుల జనార్ధనా చారి జ్ఞాపకార్థం వారి కుమారులు నారా బత్తుల ఉదయ్ పరీక్ష సామగ్రిని మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ చిట్టిబాబు నాయక్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, దామోదర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మాధవి, శ్రీనివాసరెడ్డి, జల్ రామ్, చంద్రకళ, సి ఆర్ పి గోవర్ధన్, రవి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీ లో పాల్గొని బహుమతులు గెలుపొందంది

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ప్రపంచ క్షయ దినోత్సవం మార్చ్ 24 ను పురస్కరించుకొని జిల్లా క్షయ నివారణ కేంద్రం, రివర్ నిమ్స్ హాస్పటల్ సంయుక్తంగా ఈ నెల21 జిల్లా స్థాయి ముగ్గుల పోటీలు (రంగోలి)నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లోని అన్ని మెడికల్, పారా మెడికల్, డిగ్రీ కళాశాల, నర్సింగ్, ఫార్మసీ కళాశాల విద్యార్థులు అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సంతాపం తెలిపిన చేనేత పరిరక్షణ సేవాసమితి నాయకులు

నవతెలంగాణ-చండూరు

మున్సిపల్ పట్టణంలోని పద్మావతి కాలనీకి చెందిన గంజి మారమ్మ అనే పద్మశాలీ వృద్ధురాలు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. చేనేత పరిరక్షణ సేవా సమితి (సిపిఎస్)అధ్యక్షుడు చెరిపల్లి కృష్ణ, వ్యవస్థాపక అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, గౌరవాధ్యక్షుడు ఏలె శ్రీనివాస్, చెరిపల్లి వెంకన్నతో పాటు పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, రావిరాల వెంకటేశం తదితరులు మృతదేహం వద్ద నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. సిపిఎస్ అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ స్వర్గపురి వాహనాన్ని తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయించారు. ఆయన మాట్లాడుతూ పట్టణ పద్మశాలీయులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని, తన వంతు సహకారంగా పేదలను ఆదుకుంటానని తెలిపారు.

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును మంత్రివర్గం ఆమోదం తెలిపి అసెంబ్లీలో బిల్లు పాస్ చేసిన సందర్భంగా బుధవారం కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయకు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చినటువంటి హామీ ప్రకారం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చేయడం జరిగిందని దీంతో రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ బీసీ ఉపకులాల వారికి లబ్ధి చేకూరాలని ఉందని అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయిని మాధవరెడ్డి, జిల్లా పార్లమెంట్ కో కన్వీనర్ ఎమ్మె సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపిటిసి ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ రాకేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, ఎలిమినేటి సాయి, మంగ్య నాయక్, శంకర్ గౌడ్, కైసర్ ఖాన్, వసుకుల బక్కలయ్య, గుర్రం శ్రీను, తోటపల్లి వెంకటయ్య, అందుగుల వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డిండి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్రపటానికి బుధవారం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ శాసనసభలో బీసీ బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందినందున. దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలునాయక్ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు. ఎస్సీ ఉప కులాల వర్గీకరణ, బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలిపి, నిన్న అసెంబ్లీ లో బిల్లు పాస్ చేసినందుకు గాను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని ఆయన అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమిడి సాయి, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, మండల బిసి, ఎస్సీ, ఎస్టీ విభాగాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కాయక్రమాన్ని విజయవంతం చేశారు.

మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో ఉద్యమాలు చేయాలి

నవతెలంగాణ-వేములపల్లి



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చేసిన ఉద్యమాల స్ఫూర్తితో ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పోలే బోయిన వరలక్ష్మిఅన్నారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ఆ నాడు దోరలు, భూస్వాములకు వ్యతిరేకంగా పేద ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నడిపారన్నారు. ఆయుధాన్ని చేత పట్టి పీడిత ప్రజల కోసం ఉద్యమాలు నడిపి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని కొనియాడారు. రజాకారులకు, దొరలకు, భూస్వాములకు దడ పుట్టించి వీరవనితగా నిలిచారన్నారు. చెప్పారు. నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ఆమె స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు పునాదివేయాలన్నారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగినప్పుడే మల్లు స్వరాజ్యం కు నిజమైన నివాళులు అర్పించినట్లు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు శీలం పెద్ద పద్మ, కోడి రెక్క లక్ష్మమ్మ, కోడి రెక్క సైదమ్మ, కోడి రెక్క శైలజ, తిరుమల జానకమ్మ, సిఐటియు మండల కమిటీ కన్వీనర్ కోడి రెక్క వెంకన్న, కోడి రెక్క మట్టయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకోని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో జరిగింది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్న ముడావత్ నాగు(35) భార్య ప్రియతో గత కొంతకాలంగా మనస్పర్ధలు వచ్చి గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ప్రియ కూతురిని ట్యూషన్ నుంచి ఇంటికి తీసుకొచ్చేందుకు వెళ్లి ఇంటికి చేరుకోనే సరికి నాగు చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకున్నాడు. ఇరుగుపొరుగువారి సహాయంతో తలుపులు పగులగొట్టి అంబులెన్స్ ద్వారా ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని నాగు తల్లిదండ్రులకు తెలపగా తమ కుమారుడి మరణంపై అనుమానాలు ఉన్నాయని, కోడలు ప్రియ, కోడలి అక్క, బావ సైదా, విజయలపై అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి తండ్రి పంతులు ఫిర్యాదు మేరకు వారిపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు.

హైవేపై ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- ఎస్పీ శరత్ చంద్ర పవర్

నవతెలంగాణ-కట్టంగూర్



జాతీయ రహదారి 65 పై ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. ప్రమాదాల నివారణ చర్యలపై ఎన్ హెచ్ ఏఐ అధికారులతో కలిసి మండల కేంద్రంలో ప్రమాద ప్రాంతాలుగా గుర్తించిన నల్లగొండ క్రాస్ రోడ్డు, కురుమర్తి క్రాస్ రోడ్డు ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వంతెన వద్దకు రాగానే ఆరు లైన్లుగా ఉన్న రోడ్డు నాలుగు లైన్లుగా ఉండడాన్ని గుర్తించడంతోపాటు ద్విచక్ర వాహనదారులు, ఆటో వాలాలు రాంగ్ రూట్లో వస్తుండడాన్ని గుర్తించి ప్రత్యామ్నయంపై చర్చించారు. క్రాస్ రోడ్ వద్ద ఉన్న వంతెన ఇరుకుగా ఉన్నందున ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున వంతెన కింది నుండి రోడ్డు నిర్మించి నల్లగొండ రోడ్డులో కలిపి తద్వారా ప్రమాదాలు నివారించే దిశగా రోడ్డు నిర్మించాలని ఎన్ హెచ్ ఎ ఐ అధికారులకు సూచించారు. నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద హైవేపై హైదరాబాదు నుండి వచ్చే వాహనాలు అతివేగంగా వస్తుండడాన్ని గమనించి క్రాస్ రోడ్డుకు 500 మీటర్ల ముందు పోలీస్ స్టేషన్ దాటిన తర్వాత వాహనాల వేగాన్ని నియంత్రించేలా రోడ్డుపై ఎర్ర రంగు జీబ్రా లైన్లను ఏర్పాటు చేయాలని, అంతేగాక నల్లగొండ క్రాస్ రోడ్డు వద్ద లైటింగ్, రెడ్ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కురుమర్తి క్రాస్ రోడ్డు వద్ద నుండి పలు గ్రామాల ప్రజలు హైవేపై రాంగ్ రూట్లో కట్టంగూరు వైపు వస్తుండడాన్ని గమనించి ఆ రూట్ లో నుండి ఎన్ని గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారో అన్న వివరాలను అడిగి తెలుసుకుని ప్రమాదాలను నివారించేందుకు కురుమర్తి క్రాస్ రోడ్డు నుండి కట్టంగూర్ లోని సర్వీసు రోడ్డు వరకు హైవే పక్కన వెంటనే మట్టి రోడ్డు నిర్మించి రాకపోకలు జరిగే విధంగా చూడాలని కోరారు. హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి తో పాటు జిల్లా గుండా వెళుతున్న అన్ని హైవేలో ప్రమాదం జరిగేందుకు ఆస్కారం గల ప్రదేశాలను గుర్తించి ప్రమాదరహిత చర్యలను తీసుకుంటున్నట్లు చెప్పారు. హైవేలపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను స్థానిక ఎస్సైలు ప్రత్యేక దృష్టి ఉంచి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్పీ వెంట ఎన్ హెచ్ ఏ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ రవీందర్, నల్లగొండ డి.ఎస్.పి కె. శివరామిరెడ్డి, శాలిగౌరారం సిఐ జి. కొండల్ రెడ్డి, డీటీఆర్ బీ సీఐ పి. అంజయ్య, కట్టంగూర్ ఎస్సై ఎం. రవీందర్ లు ఉన్నారు.

మల్లు స్వరాజ్యం వర్ధంతి

నవతెలంగాణ-గరిడేపల్లి

మండల పరిధిలోని వెలిదండ కీతవారిగూడెం గ్రామంలో బుధవారం మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, ఐద్వాజిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవిలు నివాళులు అర్పించి మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కామ్రేడ్ మల్లు స్వరాజ్యం భారతదేశానికి సమాజ మార్పులలో మహిళల హక్కుల పరిరక్షణలో అగ్రగామిగా నిలిచారన్నారు. చిన్నతనంలోనే ఆమెకు సమాజసేవ పట్ల నిబద్ధత ఏర్పడింది పేదల హక్కులు కాపాడటమే కాకుండా మహిళలపై జరుగుతున్న అన్యాయాలను అంతం చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యానాల సోమయ్య శాఖ కార్యదర్శిలు సుందరి వీరరాఘవయ్య బొల్లెపల్లి శ్రీనివాసు బిక్షమయ్య కిరణ్ గోపి, సైదిరెడ్డి, వెంకటయ్య, యల్లావుల నారాయణ, ఆవుల సైదులు, జుట్టు కొండ మట్టయ్య, భూతం నాగరాజు, పాలేలి జంగయ్య బంగారు శీను సుందరి సత్య మేరీగా శ్రీను పిడమర్తి సైదులు దొంతకాని లక్ష్మయ్య, జుట్టుకొండ రమేషు, పెండెం శేఖరు, భూతం సరిత, జుట్టుకొండ సుశీల, గుండు లింగమ్మ పాలేలి వీరమ్మ బండారు జ్యోతి, ఎల్లావుల పిచ్చమ్మ, పాలెల్లి భూషమ్మ, గూడెపు శీను, రావుల గురవయ్య పాల్గొన్నారు

కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయండి

మాజీ ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి

నవతెలంగాణ-కోదాడటౌన్

ఏప్రిల్ 27న వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో భాగంగా.. కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయడానికి నేడు (ఈ నెల 20న) సూర్యాపేట జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని మాజీ ఎంపీపీ చింతా కవితా రాధారెడ్డి తెలిపారు. మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు జమ్మలమూడి నారాయణ రావు,మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మండల నాయకులు దొంగల లక్ష్మీ నారాయణ, జిల్లా బోసుబాబు, అన్నెం అంజి రెడ్డి, షేక్ రఫీ, కాకుమాను కోటిరెడ్డి, పాముల గోపీనాథ్, పెరుమాళ్ళ ప్రభాకర్,కిరణ్ చౌదరి, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ జిల్లా కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు అవుతున్నారని, ఈ సమావేశానికి జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జీడీ బిక్షం పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, ముదిరెడ్డి సంతోష్ రెడ్డి, ఈదుల యాదగిరి, గొర్ల గన్నారెడ్డి, సంకరమద్ది రమణ రెడ్డి, అనంతుల వాసుదేవ రెడ్డి, మామిడి తిరుమల్, మెట్టు వినోద్, కిషన్ సింగ్, బాబ్జి, రావినాయక్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బక్కమంతుల గూడెంలో ఎంజీఎన్ఆర్ఈజీఏ రూ.10లక్షల నిధులతో బుధవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చింతరెడ్డి భాస్కర్ రెడ్డి, సోమిరెడ్డి గోవింద రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ చింత రెడ్డి నాగిరెడ్డి,గంగసాని ఎల్లారెడ్డి,బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, సిగతల సీతారాం రెడ్డి,బొగల వెంకట రెడ్డి, బొల్లెపల్లి అంజి, పూర్ణ చంద్ర రావు, కొండలు, బచ్చలకురి నరసింహ రావు, పొట్టిపంగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని తాడ్వాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మృతుడి కుమారుడు జిల్లేపల్లి పిచ్చయ్యకు 35,100 రూపాయలు కుమార్తె రమ్యాకు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించారు. భవిష్య త్తులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వ హి స్తామని ఎమ్మార్పీఎస్ నాయ కులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకు లు మాతంగి వెంకటేశ్వర్లు,మచ్చ శంకర్,జిల్లేపల్లి సుమన్, శ్రీనివాస్ ,సోమపంగు గోపి,ఆలేటి మహేష్, కోట సైదిబాబు,జిల్లేపల్లి ముత్త య్య,జిల్లేపల్లి గోపి పాల్గొన్నారు.

కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా శ్రీపాల్ రెడ్డి

నవతెలంగాణ-మునగాల

కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా నర్రా శీపాల్‌రెడ్డి ఎం పికయ్యారు. ఈ మేరకు బుధవారం కిసాన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బచ్చు అశోక్, శ్రీపాల్ రెడ్డికి నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతుసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, కిసాన్ కాంగ్రెస్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు మాతంగి బసవయ్య, ఐఎన్టిసి కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి వెనేపల్లి వీరబాబు, జల్లా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు ఉచిత మెగా పశువైద్య శిబిరం

నవతెలంగాణ-చిలుకూరు

నేడు గ్రామంలో నిర్వహించే ఉచిత మెగా పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తమనబోయిన వీరబాబు అన్నారు. బుధవారం మండలంలోని నారాయణపురం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ పాడి రైతులు తమ పశు వులను ఉచిత మెగా వైద్య శిబిరానికి తరలించి పశువులకున్న జబ్బులను తెలియజేసి ఉచితంగా మందులు పొందాలని కోరారు రైతులు పశు సంపాదన పెంచుకోవాలని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామంలో ఉన్న రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

యువత స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి

- **వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

నవ తెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రామలింగేశ్వర థియేటర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన లక్కీస్ రాయల్ కేఫ్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.



యువత ప్రైవేట్ రంగాల్లో అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ,మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని పిలుపునిచ్చారు.యువత ఆత్మవిశ్వాసంతో మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి అంచలంచెలుగా జీవితంలో ఎదగాలని హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డాక్టర్లు ధరావత్ వీరన్న నాయక్, ఎస్కే కరీం, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిరివెళ్ల శబరినాథ్, అబ్దుల్ రహీం, వల్దాస్ శ్రీను రెబల్, అయూబ్ ఖాన్, ఆలేటి మాణిక్యం, గడ్డం వెంకన్న, నిర్వాహకులు కొక్కు అజిత్ కుమార్, కొక్కు సోమేశ్వర్, హరికృష్ణ, రాకేష్, సుదీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-కోదాడటౌన్

సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ బిల్లును ఆమోదించడం పట్ల టీఎమ్మార్పీఎస్ పక్షాన హర్షం వ్యక్తం చేస్తున్నట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు తెలిపారు. బుధవారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసుకుని బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం ఎన్నో పోరాటాలు చేసామని సాధించిన ఈ వర్గీకరణ జాతి కోసం అమరులైన అమరవీరులకు అంకితం చేస్తున్నామన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన మొదటి శాసనసభ సమావేశాల్లోనే నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వర్గీకరణకు అనుకూలంగా తీర్మానం చేసి వర్గీకరణకు బాటలు వేశారని గుర్తు చేశారు. అసెంబ్లీలో బిల్లు పాస్ కావడానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్ల సుందర్ బాబు, మాజీ కౌన్సిలర్ లలిత, కర్ల కాంతారావు, గంధం రంగయ్య కలకొండ ఆదినారాయణ, కందుల శ్రీను, వంశీ,వేణు,హుస్సేన్, వెంకట్, రామారావు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలో ఎండి పోయిన వరి పంట పొలాలకు నీటిని అందజేయాలని పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని సీపీఐ(ఎంఎల్) డెమోక్రసీ నాయకులు పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఎండి పోయిన వరి పంట పొలాలను పరిశీలించి మాట్లాడారు. పొలాలకు ఎకరానికి 25వేల రూపాయలు ఇచ్చి, ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేసి చెరువులను, గుంటలను నింపాలని అన్నారు. రైతు కాయ కష్టం చేసి ఆరు నెలలు కష్టపడ్డ పంట పొలాలు ఎండిపోవడం మూలంగా రైతుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. రైతు ప్రభుత్వమే అంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే రైతుల యొక్క సమస్యలను అర్థం చేసుకొని రైతులకి ఎస్సారెస్పీ నీటి ద్వారా నల్ల గుంట, తీగల, కేశవపురం చెరువులకు చివరి ఆరికట్టు వరకు నీటిని విడుదల చేసి ఎండిపోయిన పంట పొలాలకి 25వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పరిశీలన లో సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి సబ్ డివిజన్ నాయకులు పోలేబోయిన లింగయ్య, గ్రామ కార్యదర్శి వాడకల బయన్న, కొమరయ్య, నర్సయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిరాక్స్ సెంటర్లు మూసివేయాలి

నవతెలంగాణ-మునగాల

ఈ నెల 21 నుంచి పదవ తరగతి పరీక్షలు నడుస్తున్నందున జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని తహసీల్దారు వలిగొండ ఆంజనేయులు మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. బుధవారం తహసీల్దారు కార్యాలయంలో జిరాక్స్ షాపు యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ మరియు న్యూ ప్రజ్ఞా స్కూల్లో 10 పరీక్షలు నిర్వహిస్తున్నందున ఎలాంటి మా స్ కాఫీలకు పాల్పడకుండా వుం డేందుకు ముందస్తు చర్యలు చేప డుతున్నట్లు చెప్పారు.ఎవరైనా జిరాక్స్ సెంటర్లను తెరిస్తే చట్ట పర మైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

21, 22 తేదీల్లో దో దిన్ క షబ్ షబీనా

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని పాత ఈద్గాలో ఉన్న మస్జిదే అర్షాత్‌లో ఈ నెల 21, 22 తేదీల్లో దో దిన్ క షబ్ షబీనా నిర్వహిస్తున్నట్లు మస్జిదే అర్షాత్ ఇమామ్, ఖతీబ్, స్టాఫ్ రిపోర్టర్ హాఫిజ్ మహ్మద్ అర్షద్ సాహబ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇషా నమాజ్ రాత్రి 8:30 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు. మదరసా బైతుల్ ఉలూమ్ నాజిమ్ మౌలానా అతహర్ మజాహిరీ సాహబ్ అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా మస్జిదే నూర్ ఇమామ్, ఖతీబ్, మున్సిఫ్ సీనియర్ రిపోర్టర్ హాఫిజ్ మహ్మద్ ఖలీల్ అహ్మద్ సాహబ్ పర్యవేక్షణలో కార్యక్రమం ఉంటుందని తెలిపారు. షబీనా సందర్భంగా ఖుర్‌ఆన్ తిలావత్ ను హాఫిజ్ మహ్మద్ ఖలీల్ అహ్మద్ సాహబ్, మౌలానా యూనుస్ అలీ సాహబ్,హాఫిజ్ షేక్ జానాఖాన్ సాహబ్, హాఫిజ్ మహ్మద్ అర్షద్ సాహబ్,హాఫిజ్ మహ్మద్ అబ్దుల్ వాజిద్, హాఫిజ్ యూసుఫ్ సాహబ్,హాఫిజ్ మహ్మద్ అక్రమ్ మునవ్వర్ సాహబ్,హాఫిజ్ మహ్మద్‌గుల్జ్ సాహబ్,హాఫిజ్ ఇంతెఖాబ్ సాహబ్‌లు చేస్తారని వివరించారు. ఖుర్‌ఆన్ ఏ కరీమ్ తిలావత్ చేసేందుకు భాగ్యాన్ని ప్రతి ఒక్కరూ పొందాలని పేర్కొన్నారు.షబీనా 2 రోజులపాటు జరుగుతుందని సహరీ ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు. ముస్లింలు షబీనా కార్యక్రమంలో పాల్గొనాలని మస్జిదే అర్షాత్ ఇంతెజామీ కమిటీ కోరారు.

ఎస్సీ వర్గీకరణ ఆమోదం పట్ల హర్షం

నవతెలంగాణ-నూతనకల్

ఎస్సీ వర్గీకరణ బిల్లుపై రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ఆమోదం తెలపడం పట్ల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నియోజకవర్గ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. దశాబ్దాల పాటు ఎమ్మార్పీఎస్ పోరాటం చేసిన ఏ ఏ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు స్పందించలేదని దేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బిల్లును ఆమోదించడం పట్ల పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి

నవతెలంగాణ-కోదాడటౌన్

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన ఓరుగంటి విజయలక్ష్మి పాండును నియమించినట్లు జిల్లా మహిళా సంఘ అధ్యక్షురాలు గరినే ఉమామహేశ్వరి శ్రీధర్ తెలిపారు బుధవారం పట్టణంలోని కె ఎస్ అపార్ట్మెంట్లో ఏర్పాటుచేసిన సమావేశంలో విజయలక్ష్మి నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆర్యవైశ్య మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో ముందుండేందుకు కృషి చేయాలన్నారు సేవారంగం, రాజకీయ రంగాలలో సైతం వైశ్య మహిళలు ముందుండాలని సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయం పేరుకు పొట్టి శ్రీరాములు పేరును తిరిగి ఏర్పాటు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. తెలంగాణలో ఆంధ్రకు సంబంధించిన నాయకుల విగ్రహాలు, పేర్లతో ఉన్న వాటిని తొలగించకుండా తెలుగు విశ్వవిద్యాలయానికి గల పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం ఆర్యవైశ్య జాతిని అవమానించడమేనన్నారు. తక్షణమే ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునసమీక్షించుకొని పొట్టి శ్రీరాములు పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులను పట్టణానికి చెందిన పలువురు శాలువాలతో బొకేలతో సన్మానించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు పైడిమర్రి నారాయణరావు, పందిరి సత్యనారాయణల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాగు బండి రమాదేవి, డోగుపర్తి హైమావతి, అత్తులూరి శ్రీదేవి, అర్వపల్లి పద్మావతి, పద్మావతి, కామిశెట్టి శోభారాణి, భార్గవి, రాజేశ్వరి, రమా, విజయలక్ష్మి ,స్వాతి ,శ్వేత పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణాను అరికడదాం

నవ తెలంగాణ-గరిడేపల్లి

కలిసికట్టుగా మానవ అక్రమ రవాణాను అరికడదామని, మానవ అక్రమ రవాణా చేసే సంస్థల ఆటకట్టించేందుకు పోలీసులకు ప్రజలు సహకరించాలని గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం సంఘమిత్ర కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బాలలు అక్రమ రవాణాకు గురవుతున్నట్టు గమనిస్తే డయల్ 100, లేదంటే చైల్డ్ లైన్ 1098, ఉమెన్స్ హెల్ప్‌లైన్ 181 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. మానవ అక్రమ రవాణా అరికట్టడంలో స్వచ్ఛంద సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. మానవ అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాస్, సీసీలు సుజాత, తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన పోలీసులు

నవతెలంగాణ-మునగాల

మండల పరధిలోని బరాఖత్ గూడెంలో నూకమళ్ల ముత్తయ్య ఇంటి ఆవరణలో బుధవారం పేకాడుతున్న నలుగురు వ్యక్తులను పట్టుకున్నట్లు మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులను చూసి అందులో ముగ్గురు వ్యక్తులు పారిపో యిన్నట్లు చెప్పారు. షేక్ లాలు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పారి పోయిన వ్యక్తులు ముక్కర అంకారావు, నూకమల్ల సుందరయ్య ,కొమ్ము వీరబాబులతో కలిసి పేకాట ఆడుతున్నట్లు షేక్ లాలు పోలీసులకు సమాచారం ఇచ్చారు. అతని నుండి మూడు పేక బాక్సులు. నాలుగు వేల రూపాయలను, రెండు మోటార్ సైకిల్‌లను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ చెప్పారు.



ఉత్తమ న్యాయవాదిగా రాణించాలి

నవతెలంగాణ-హుజూర్ నగర్

న్యాయవాద వృత్తిలో మెలకువలను నేర్చుకుంటూ ఉత్తమమైనటువంటి న్యాయవాదిగా గుర్తింపు తెచ్చుకొని, కక్షిదారులకు సేవలు అందించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి గ్రామానికి చెందిన కోణిదల సతీష్ బార్ అసోసియేషన్ లో సభ్యుడుగా చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు న్యాయవాద వృత్తి కత్తితో సామలాంటిదని ,అనునిత్యం నూతనంగా వస్తున్న చట్టాలను అధ్యయనం చేయాలన్నారు సీనియర్ న్యాయవాదుల సూచనలు, సలహాలను తీసుకోవాలని వృత్తిలో రాణించాలన్నారు ఈ కార్యక్రమంలో సిఎన్ఆర్ న్యాయవాదులు జుట్టుకొండ సత్యనారాయణ నారపరాజు శ్రీనివాసరావు, కుకడపు బాలకృష్ణ, అంబటి శ్రీనివాసరెడ్డి కాలువ శ్రీనివాసరావు, కమతం నాగార్జున, ఏజీపీ సురేష్ గొట్టే ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-మోటకొండూరు

రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్ పరీక్షలు నేటితో ముగియ నున్నాయి. మండలంలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులు ప్రథమ సంవత్సరంలో 71 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా బుధవారం ముగిశాయి.నేడు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 72 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు ప్రథమ సంవత్సరం పరీక్షలు ముగిసిన విద్యార్థుల తల్లిదండ్రులు గురుకుల పాఠశాల వద్దకు చేరుకుని వారి స్వస్థలానికి తిరుగు ప్రయాణం బాటపట్టారు.

అసిస్టెంట్ కుక్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-మోటకొండూరు

మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామంలో గల అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ ఖాళీని అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయుటకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కె.సత్యనారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ అసిస్టెంట్ కుక్ పోస్ట్‌కు పదవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని,18 నుండి 45 ఏండ్లలోపు ఉండాలన్నారు.దరఖాస్తులను ఈనెల 20 నుండి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు తగిన ధ్రువీకరణ పత్రాలను జతపరిచి అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో అందజేయాలని కోరారు.

మొబైల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో బుధవారం బస్టాండులో ,ఉప్పల్ డిపోలో సెల్‌ఫోను మర్చిపోయి దిగిపోయిన వ్యక్తికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షునికి జూకంటి పౌల్, ఆర్టిసి కండక్టర్ మహేశ్వరి, డ్రైవర్ కరీం డ్రైవర్ సెల్‌ఫోను అందజేశారు. ఆర్టీసీ కంట్రోలర్ ఆలేరు సుదర్శన్ మొబైల్ ఫోన్‌లో ఉన్న నెంబర్లను చూసి ఫోన్ చేయగా, వీరస్వామి తన అన్నయ్య నర్సంపేట చెందిన వ్యక్తిగా గుర్తించి అతని బావ అయినా ఆలేరు చెందిన శాతాన్ని స్వామికి అందజేశారు. డ్రైవర్ కండక్టర్లకు కరీం,మహేశ్వరి, స్థానికులు జూకంటి పౌలుకు, కంట్రోలర్ సుదర్శన్ ధన్యవాదాలు తెలిపారు.

'విద్యకు మించిన ఆస్తి లేదు'

నవతెలంగాణ-రామన్నపేట

జీవితంలో విద్యకు మించిన ఆస్తి లేదని కక్కిరేణి ఉన్నత పాఠశాల హెచ్ఎం హనుమంతురావు అన్నారు.బుధవారం మండలం కక్కిరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులంతా కష్టపడి చదివి ఉన్నతశిఖరాలకు వెళ్లే అవకాశం ఉందన్నారు.పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం రామన్నపేట లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ చైర్మెన్ చిల్లప్రభావతిరామకృష్ణ, ప్రైమరీ పాఠశాల ప్రధానో పాధ్యాయులు భీమిడి ఉపేందర్‌జీ, ఉపాధ్యాయులు చోలేటి రాజన్‌బాబు, భద్రయ్య, శేఖర్‌రెడ్డి, శ్రీనివాసరావు, జ్యోతి, సామజికకార్యకర్త వేములసైదులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని మాందాపురంలో దాతల సహకారంతో నిర్మించిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 17వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం శ్రీ పద్మావతి గోదా సమ్మేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి కల్యాణం వేద మంత్రోచ్ఛరణల మధ్య అంగరంగ వైభవంగా భక్తు కన్నుల పండువగా నిర్వహించారు.స్వామివారి కల్యాణానికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు ఆలయ కమిటీ సభ్యులు సమర్పించారు.కల్యాణానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సోలిపురం సాగర్‌రెడ్డి, పలుసం నవీన్, కుసంగిస్వామి, కుసంగి రాములు, దేశపాకబాబు, పలుసం శివ తదితరులు పాల్గొన్నారు.

నేడు యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

నవతెలంగాణ -పెద్దవూర

నేడు నల్గొండ జిల్లా విద్యాశాఖాధి కారీ కార్యాలయం ముందు జరుగు యూటీఎఫ్ నిరసన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు రమావాత్ కృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రం లో విలేకరుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు.2023-2024 విద్యా సంవత్సరంలో నిర్వహించిన పదవ తరగతి పరీక్షల ప్రశ్నాపత్రాలను మూల్యాంకనం చేసిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ ఇప్పటికైనా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సంవత్సరం గడిచిపోయిన మరలా పదవ తరగతి పేపర్లు దిద్దే ప్రక్రియ త్వరలో మొదలవుతున్నప్పటికీ ఇంతవరకు రెమ్యూనరేషన్ ఇవ్వకపోవడం బాధాకరమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ భావిస్తున్నదని అన్నారు.ఈ నేపథ్యంలో నేడు నల్లగొండ జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగు నిరసన ప్రదర్శనకు రెమ్యూనరేషన్ అందని ఉపాధ్యాయులు మరియు టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు తప్పక హాజరు కావాలని మనకోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి వి.రాజుగారు, మండల అధ్యక్షులు రామావత్ కృష్ణ గారు, మండల ప్రధాన కార్యదర్శి గోలి కృష్ణ గారు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ పట్ల హర్షం

మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో తీర్మానం చేయడం పట్ల ఎమ్మార్పీఎస్ హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద సత్యం మాట్లాడుతూ దళితుల పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మచ్చ ఏడుకొండలు మాదిగ, ఎంఈఎఫ్ చింతా మధు, వడ్డే రాజు, గందాస్ సాల్మన్, సాగరయ్య, రవి కుమార్, అనసూయ, కడుపు శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎడ్ల రమేష్ మాదిగ ఆకారం గోపాల్ మహంకాళి సురేష్ దైద శ్రీను, శ్రీనివాస్, దైద శ్రీకాంత్, అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు పోలేపాక సురేందర్ సైదన్న సైదులు తిరుమల కొండలు రమణాల సత్యనారాయణ మడుపు సూరయ్య వెంకటేశు ప్రసాద్ దైవ సురేష్ చెరుకుపల్లి ప్రసాద్ దైద సైదులు తదితరులు పాల్గొన్నారు

సీఎం, ఎమ్మెల్యే, మంత్రుల ఫొటోలకు పాలాభిషేకం

నవతెలంగాణ-మోత్కూరు

బీసీ కులగణన చేసి 42శాతం రిజర్వేషన్, మాదిగల వర్గీకరణ చేసి,యువతకు యువ వికాసం ద్వారా రూ.3 లక్షల రుణాలు అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు తీర్మానం పెట్టిన సందర్భంగా మోత్కూరులో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు,మంత్రుల ఫొటోలకు పాలాభిషేకం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు,యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్‌మహిళ పట్టణ అధ్యాక్షురాలు అన్నెపు పద్మ,పొలినేని అనందమ్మ స్వామిరాయుడు,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిషాల అనిల్,బయ్యని రాజు,గుండు శ్రీను,అన్నెపు నర్సింహ,పల్లపు సమ్మయ్య,కోమటి జనార్దన్ ,శేఖర చారి,గంజి మంగమ్మ,కోమటి మచ్చగిరి,అన్ని గ్రామ శాఖల అధ్యకులు పొడిచెడు పేలాపూడి మధు, సదర్శపూర్,పల్లెర్ల భాస్కర్ పాల్గొన్నారు.

తప్పులతడకగా రాష్ట్ర బడ్జెట్

మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తప్పులు తడకగా ఉందని, బడ్జెట్‌లో 6 గ్యారంటీలు, అభివృద్ధికి అరకొర నిధులు కేటాయించారు.భరోసా లేని రైతు భరోసా ,మహాలక్ష్మి, నిరుద్యోగ భృతి , పెన్షన్, విద్యా భరోసా, కర్షకులకు నిధులు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైంది. తెలంగాణ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వం కాలమెళ్లదీస్తుంది. రైతు రుణమాఫీ పూర్తి కాలేదని, రైతు భరోసా అరకోరగా కేటాయించారు అన్నారు. చేనేత రంగాన్ని విస్మరించాలి.మరోసారి అంకెల గారడి చేస్తూ మోసం చేస్తున్నారు.

పీఓడబ్ల్యూ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆలేరు

జిల్లా కమిటీ ఎన్నిక మండల కేంద్రంలో బుధవారం పీఓడబ్ల్యూ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. పంగ సరిత సమావేశానికి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి,రాష్ట్ర నాయకులు జంగిటి సుభాషిణి మాట్లాడుతూ ఈ దేశంలో మహిళలు మొదటి నుండి అణిచివేతకు, అవమానాలకు గురవుతున్నారన్నారు.స్త్రీ, పురుషులు సమానమన్న భావనకు నోచుకోలేదని, స్త్రీ,పురుష సమానత్వం కోసం స్త్రీ స్వేచ్ఛ కోసం,అత్యాచారాలు లేని, అవమానాలు లేని సమాజం కోసం స్త్రీలు ఐక్యపోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గాన్ని 9 మందితో ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా పంగ వరలక్ష్మి,ఉపాధ్యక్షులుగా కొత్తపేట విజయ,కార్యదర్శిగా కోలా అనిత,సహాయ కార్యదర్శిగా ఫంగ సరిత,కోశాధికారిగా వస్పరి స్వరూప,కార్యవర్గ సభ్యులుగా గట్టికొ ప్పుల అంజమ్మ,మడూరి లక్ష్మి,జన్నె లక్ష్మి లతోపాటు కో ఆప్షన్ సభ్యులను జనరల్ బాడీ సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ కార్యక్రమంలో పి.జయ,ఆర్.బాలమ్మ,ఎన్ పద్మ,కే.జ్యోతి,పి.స్రవంతి,పి.అనసూర్య,డి .భాగ్య,కె. సునీత,ఏ.లలిత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలం కుంట్లగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బీఎస్ఎన్ ఫౌండేషన్ సహకారంతో సమకూర్చిన పరీక్షాప్యాడ్స్ లను బుధవారం పంపిణీ చేశారు. ఈనెల మార్చి 21 నుండి పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సమాచార హక్కు రక్షణ చట్టం యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ చేతుల మీదుగా పరీక్ష ప్యాడ్స్‌లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వి.ఎలిజబెత్ , ఉపాధ్యాయులు ఎం.అశోక్ , కె.పురుషోత్తంరెడ్డి, పి.సుజన, ఇ.అరుణాలత, హిందూమతి, తేజస్విని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన శంకర్ నాయక్ గారికి అభినందనలు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్

భవిష్యత్తులో శంకర్ నాయక్ మంత్రి పదవి దక్కాలని ఆకాంక్షించిన లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన బడుగు బలహీన వర్గాల నాయకుడు నల్గొండ జిల్లాకు చెందిన కే.శంకర్ నాయక్ ను అసెంబ్లీ లాబీల్లో కలిసి అభినందనలు తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ ఎవరికి ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ పగలు,రాత్రి అనే తేడా లేకుండా అధికారం ఉన్న లేకపోయినా బడుగు జనుల కోసమే పనిచేస్తున్న శంకర్ నాయక్ ఈ పదవి దక్కడం పట్ల బడుగు బలహీన వర్గాలందరూ హర్షిస్తున్నారని అన్నారు.భవిష్యత్తులో మంత్రి పదవి శంకర్ నాయక్ గారికి దక్కాలని ఆకాంక్షించారు.దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, వరంగల్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఉన్నారు.